# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




పాఠకులకు క్రిస్మస్ శుభాకాంక్షలతో మరియు ఈ సెలవురోజులలో ఆనందం నిండాలని ఆశిస్తూ.......................................................................... తె.క.స.

BEST WISHES FOR CHRISTMAS AND HAPPY HOLIDAYS.................................. TFAS.

---


**TFAS**
**P.O. BOX 11104**
**NEW BRUNSWICK, NJ 08906**



Non-Profit Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset,NJ

**DECEMBER 1991**

**Address Correction Requested**

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*
Krishna Rao & Jayabharahi Korapati

## తేజా ! సాండ్‌విచ్ తినాల్సొస్తే ...

ఒరే నాన్నా !
ఇది నా ప్రపంచం కాదనిపిస్తుందిరా!
హఠాత్తుగా
బీటలు వారిన భూమినో
వాన నీళ్ళు నిలిచిన వీధినో
ఆకులు నమలాలని ఆశగా
రెండు కాళ్ళూ పిట్టగోడ మీద వేసి
పైకి ఎగ బాకే మేకనో
ఊహించుకోబుద్ధి వేస్తుంది !
చెదిరిన జుట్టునో
మాసిన చీర కట్టునో
తలుపు తియ్యగానే సోది వెళ్ళబోసుకునే
బామ్మగారి పలకరింపునో
వెతుక్కోవాలన్పిస్తుంది !
పదిమందిలో కూర్చుని
ప్రపంచ రాజకీయాలు
మాట్లాడుతూ ఉంటానా
పప్పుచారుకి
అమ్మ పెట్టే ఇంగువ పోపు వాసన
గుప్పుమంటూ గుర్తొచ్చి ఊరిస్తుంది !
నిజం చెప్పాల్సిందే మరి
సెంటు వాసనలకి తలతిరిగి
ముక్కు చెమటకంపు కోసం
తహతహలాడుతుంది !

ఏం చెప్పమంటావురా కుచ్చూ !
ఏ మూల కూర్చున్నా
ఏ ధ్యాసలో మునిగున్నా
బొక్కినోటితో సహా
అద్దం ముందు నిలబడ్డ
నీ చిరంజీవి పోజే కన్పిస్తుంది !
బుచ్చిరెడ్డి కబుర్లూ
ఎల్లమ్మ నవ్వులూ
పీటర్ కొట్టులో పిప్పర్‌మెంట్ బిళ్ళలూ =
సరిగ్గా ఇవన్నీ
మంచి నీళ్ళు తాగబోతూంటే
గొంతుకడ్డొస్తాయ్!

అది సరేగానీ
అన్నగాడి చైనా ముక్కు
కాస్తైనా పొడుగయ్యిందా?
సద్దుడు తల్లి ఇకనైనా
పుస్తకంలో తల దూర్చిందా?
ఇంజనీరు లతక్క
పళ్ళు తోముకోవడానికి
మిషనేదైనా కనిపెట్టిందా ?

అదేమిటోరా అబ్బీ!
కాలం పరిగెట్టేస్తోంది
ఎంతపని ఎంతపని
చెయ్యలేక చెయ్యినొప్పి
ఆలోచనలాగవు ఆకలి ఆగదు
సాండ్‌విచ్ తినాల్సొస్తే
సాంబారు కావాలన్పిస్తుంది
నీ కేకులిక్కడ పుష్కలం ! క్రోజాన్‌లు కూడా
నా సంగతి ఏం చెప్పనూ ?
'పీచా' తో పిచ్చెక్కింది
మామిడిపండు కోసమైనా
మళ్ళీ పరుగెత్తు కొచ్చెయ్యనూ! – జయప్రభ


WE ARE #1 *AND THE OLDEST GOLD DEALER IN TOWN*

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**
The Trendsetters in diamond & Gold jewelry



**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.

Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

**37-08 74th Street, Jackson Heights, NY 11372**

*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA





## ఆడువారి పాలిటిక్స్

లేటు భర్తల బానరో
గ్రేటు తండ్రుల జండావో
లేక ధరను
కానరారు సుమా
స్త్రీలు పాలిటిక్సునందు!

—ఇందిర
Suffern, NY
(After hearing the news of Rajiv Gandhi's Assassination)

# తెలుగు జ్యోతి

************************
సంపుటి:8 డిసెంబరు 1991 సంచిక: 12
************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

**తెలుగు కళాసమితి**



**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 728-4928

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Kalpana Chamarthi
(201) 473-0798

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(812) 378-4927

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట

జూలై 1993 లో మన ప్రాంతంలో తానా తరపున జరుగబోవు ప్రపంచ తెలుగు సమావేశానికి పెద్ద యెత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. మన సభ్యులు ఎంతో మంది ముఖ్య ~~ఉప సంఘాల చైర్ పర్సన్స్ గా~~ వుంటున్నారు. మీ అందరూ కూడా పాల్గొనగలరని ఆశిస్తున్నాము.

1990 –1991 లలో తె.క.స. ఎన్నో కార్యక్రమములను నిర్వహించినది. 20,21 పేజీలలో మన అధ్యక్షులు వాటిని వివరించారు. మీ అందరి సహాయము లేకుండా ఈ పనులు అయ్యేవి కావు. ఇలాగే ముమ్ముందు కూడా ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమములను జయప్రదం గావించగలరని కొరుతున్నాము.

కొత్త స్క్రిప్టు వచ్చిన తరువాత మన జ్యోతి రూపురేఖలు మారిపోయాయని కొందరి అభిప్రాయం. కొంత అలవాటయ్యేంతవరకు రచనలను కంప్యూటరు మీదకు ఎక్కించడానికి ఎక్కువ సమయం పడుతున్నది. ఈ పని చేయుటకు వాలంటీర్లు కావాలి. వీలయినయెడల నన్ను సంప్రదించండి.

ఇప్పటికింతే మరి.

—కిడాంబి రఘునాధ్

## విషయ సూచిక


1. తేజా!సాండ్ విచ్ తినాల్సొస్తే .. గేయం..జయప్రభ ........ 3
2. ఆడువారి పాలిటిక్స్..గేయం..ఇందిర ........ 3
3. మామాట ........ 4
4. సంక్రాంతి ........ 5
5. ఉత్తరాలు ........ 6
6. గళ్ళ నుడికట్టు......బి.సరోజినీ దేవి ........ 8
7. 20 Questions .. K.V.Rao ........ 9
8. Question of the Month..K.V.Rao ........ 9
9. వుజ్జోగం........కథ......సంఘమిత్ర.. ........ 10,11
10. మేనక–కోరిక..గేయం..మాధవయ్య ........ 11
11. హరిప్రియ..కథ..సత్యవాడ సోదరీమణులు ........ 13,15
12. అసమర్థుని జీవయాత్ర..కథ..ఒప్పిలి అప్పన్ ........ 14,15
13. కలహం..కథ..బి.యస్. రాములు ........ 14
14. ఇదోరకం..కథ..రేగడి నాగభూషణరావు ........ 15
15. ఆరుద్ర..వ్యాసం..పార్వతి ........ 17
16. ఫైన్ నియర్ టేబిల్..కథ..ప్రియ నోరి ........ 18
17. మీమాంస..గేయం.. హర్ష ........ 18
18. మన రత్నాలు ........ 19
19. From the President ........ 20,21
20. Matrimonials ........ 23
21. కథేమైంది..కథ..సీయస్సీ మురళి ........ 24,25,26
22. పిల్లల కోసం..కథ..విజయశ్రీ ........ 27,28,29
23. అన్వేషణ...కథ..షేక్ మహమ్మద్ రఫీ ........ 31,32,33
24. వైద్యుడు – వెంకటేశ్వరుడు..గేయం..పిప్పళ్ళ ........ 33
25. మహా రుద్రాభిషేకం..కథ ........ 34
26. నా వెనక ఎవరో..కథ..సత్యం శంకరమంచి ........ 35
27. Answer to 20 Questions ........ 36



**EDITORIAL COMMITEE:** **Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.**


==============================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

**TELUGU CULTURAL CENTER**
**(A Tax-Exempt and Non-Profit Organization)**
**PRESENTS**

**SANKRANTI సంక్రాంతి**

**On Saturday, January 11, 1992**

| | |
|---|---|
| 5:00 - 6:00 A.M. | Registration & Coffee |
| 6:00 - 8:00 P.M. | Cultural Show |
| 8:00 - 9:30 P.M. | Dinner |

**At Sampson G. Smith Intermediate School**
**1649 Amwell Road, Somerset, New Jersey**

**Some Program Highlights**

**MINI CONCERT**

Vocal : ADIPUDI Youngsters
Violin : Mrs. Vijayalakshmi Voleti
Mrudangam : Mr. Ramesh Ramachandran

**COMEDY DRAMA BY ADULTS**

**రోజులు మారాలి**

And Many More ...

**For Details/RSVP**

Syamala Devi Dasika (908) 247-4688
Manu Das Tadepalli (908) 463-8832

**Please Support Our Young Artists**
**--- THANK YOU ---**


# FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

**CALL: 1-800-457-5646**
FOR OUR SPECIAL REPORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

UNDER NEW MANAGEMENT

# UDUPI

AUTHENTIC INDIAN VEGETARIAN CUISINE

*Only Full Service South Indian Restaurant in New Jersey*

1380 Oak Tree Road
Iselin / Edison, N.J. 08830 (Next to Green Farms)

**(908) 283-0303**

# Dosai Night

**(Every Wednesday)** 5:00 p.m. to 10:00 p.m.

# All You Can Eat !

- Full Service Menu
- Lunch Buffet THALI
- Weekend Brunch
- Party Room
- Catering Service
- 15 Minutes Express Takeout Service

- Iddly
- Vada
- Dosai
- Uthappam
- Sambhar
- Coconut Chutney

**Prepared the way you like it !**

*WE TRY HARDER TO PLEASE YOU*

**For Only $9 95**

Not valid with other coupon offer

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue, on one interesting subject. Last month, we published questions and answers on DOG-PART 1. This month we will continue on the same subject to complete the series.

Here are the questions on DOGS - PART 11.

1. Which groups of dogs are known to be brave and courageous?
2. How did the breed Doberman get their name?
3. How did the breed Chihuahua get their name?
4. Where do Labradors come from?
5. How did the name cocker spanniel come into existance?
6. Are dogs eaten?
7. Which breed of dogs are used as guide dogs?
8. When did the first guide dog come into existance?
9. Are there any 'guide dogs for deaf'?
10. Can dogs hear better than humans and other mammals?
11. Can dogs smell better than humans and other mammals?
12. Does/Did any Royal family patronise any particular dog breed?
13. What is the name of the dog astronaut?
14. Are there any wills which specified dogs as the heirs?
15. Do dogs kill rats?
16. Can dogs be used to track thieves?
17. Which dog funeral had largest human attendance?
18. "Dog sledge". How much weight can they pull?
19. Was there ever a "contract" on a dog?
20. Do dogs ever get laryngitis, after barking for hours together?

Ansers on page no......... 36

---

K.V.Rao

## TELUGU JYOTHI'S QUESTION OF THE MONTH

Q : Amongst all fruits available in U.S.A., Which has the highest fat content?

Answer in next issue

---

**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# ఉద్యోగం

సంఘమిత్ర



"వీడేనా అప్పల్రాజు" దొరగారు స్టూలు మీదున్న కుడికాలు తీసి, ఆ స్థానే ఎడమ కాలు పెడుతూ సూరమ్మను అడిగారు.

సూరమ్మ అవునన్నట్లు తలవూపింది. రామయ్య స్టూలు మీదున్న దొరగారి ఎడమ కాలిని అందుకుని, నూనె పట్టించి 'మాసాజ్' చేస్తున్నాడు.

సూరమ్మ పక్కనే ఒదిగి నిల్చున్న అప్పల్రాజు రామయ్య చేతికి పట్టు దొరక్కుండా తప్పించు కుంటున్న దొరగారి ఎడమ కాలి పిక్కల్ని చూస్తూ నిల్చున్నాడు.

"ఏం చదివాడు?" దొరగారు అప్పల్రాజుని చూస్తూ సూరమ్మను ప్రశ్నించారు.

"సదువబ్బలేదు దొరా! ఏదు సదివి మాని సేడు. యాడయ్య పోయిన కాడ్నించి శానా యిబ్బందిగుంది. పెబువులు దయసూపాలి" —

"నీకు తెల్డేటే సూరమ్మా, అయ్య వుజ్జోగం యిడికిప్పించనానికి దొరగోరు శానా కష్టబడ్డారు," రామయ్య మధ్యలో అందుకున్నాడు.

సూరమ్మ దొరగార్ని కృతజ్ఞతాపూర్వకంగా చూస్తూ నిల్చుంది.

దొరగారు 'నెపమెన్నక ఉపకారము చేయు నేర్పరిలా' చిన్నగా నవ్వారు.

"సర్లే! రేపట్నుండి పన్లో చేరు. ఇంట్లో అమ్మగారికి సాయంగా వుండాలి. ఏ పని చెప్తే ఆ పని చేస్తుండాలి" — అప్పల్రాజుని చూస్తూ దొరగారన్నారు.

సూరమ్మ సంబరపడిపోయింది. అప్పల్రాజు కూడా సంతోషించాడు. గవుర్నమెంటుజ్జోగమంటే నెలకి బోల్డు జీతం, సెలవులు వుంటై. జబ్బు సేస్తే మందూ, మాకూ కరుసు లాకే యిచ్చుకుంట్రు" అప్పల్రాజుకు మేస్త్రీ గురవయ్య చెప్పింది జ్ఞాపకం వచ్చింది.

సూరమ్మ దొరగారి వద్ద శలవు తీసుకుంది. అప్పల్రాజు వెళ్తూ, దొరగారికి చేతులు జోడించి దండం పెట్టాడు.

"యిదిగో రారో, అప్పల్రాజా" రామయ్య కేక వేశాడు.

"ఆర్డరు కాగితం వొగ్గేసేవు. యిది నీ కాడే వుంచుకోవాల. శానా బద్రం సుమీ" — రామయ్య అప్పల్రాజు చేతికి ఓ కవరందించాడు.

సూరమ్మ అప్పల్రాజు చేతుల్లోంచి ఆ కవరు తీసుకుని, జాగ్రత్తగా మడిచి, కొంగులో కట్టి బొడ్లో దోపుకుంది.

* * *

అప్పల్రాజు ఉద్యోగంలో చేరి మూడ్రోజులైంది. రామయ్యది పక్క వీధే. ఉదయాన్నే వచ్చి కేక వేస్తాడు. అప్పల్రాజు తయారుగా వుండాలి. ఇద్దరూ కలిసి ముందు ఆఫీసుకు పోవాలి. అక్కడ మస్తరు చెప్పాలి. తరువాత రామయ్యతోపాటు దొరగారింటికి రావాలి. అప్పల్రాజు దొరగారు చెప్పినట్లు అమ్మగారికి సహాయంగా వుంటున్నాడు. దొరగారి పిల్లలకు స్నానం చేయించడం, బట్టలు తొడగడం, స్కూలు వరకు దిగబెట్టడం, కూరగాయలు తీసుకు రావడం, వగైరా పనులు చేయవలసి వుంటుంది. అంతవరకూ అప్పల్రాజుకు బాగానే వుంది. వంటపిల్ల — దొరగారి ఆఖరి అమ్మాయి ఏడిస్తే ఎత్తుకుని తిప్పడం, అది అశుభ్రం చేసిన బట్టల్ని ఉతకడం వంటి పనుల్ని మాత్రం ఎలా చేయాలో అర్థం కావడంలేదు. అప్పల్రాజు రామయ్యను అదే ప్రశ్నించాడు.

"సర్వరి, వంటపిల్ల దొడ్డి గుడ్డ ఉతకలేనంటు న్నావా? మీ అయ్య సేసేవోడు. నేను కూడా సేసేవోడ్నే, తప్పేం లేదు" రామయ్య సమాధాన మిచ్చాడు.

అవును. అప్పల్రాజు గమనిస్తున్నాడు. రామయ్యే కాదు, ఆ ఇంట్లో వున్న మరో యిద్దరు కూడా మస్తరు చెప్పి, దొరగారింటికి వచ్చేస్తారు. ఆ పనీ, ఈ పనీ తేడా లేకుండా దొరగారు, అమ్మగారు ఏ పని చెబితే అది సిగ్గూ, అసహ్యం లేకుండా చేస్తున్నారు. మరేమో మొన్న మేస్త్రీ గురవయ్య "గవర్నమెంటుజ్జోగులు ఆఫీసులంటా, కంపెనీ లంటా వుంటరు. యిలాటి లేకి పన్లు సెయ్యరు" అని చెప్పాడు. అప్పల్రాజు అదే మాట రామయ్యతో అన్నాడు.

"ఆడి మొకం, ఆడికేటి తెల్సు? కూలిముండా కొడుకు" రామయ్య కసిరేడు.

అప్పల్రాజుకు రామయ్య సమాధానం రుచించ లేదు. 'అయితే ఈ గవర్నమెంటుజ్జోగంలో పెద్దా పీచర్ల యిల్లకాడ పన్లు సెయ్యాల్సిందేనన్నమాట' — అప్పల్రాజు అనుకున్నాడు. 'అంతే, అంతే!' అప్పల్రాజుకు సూరమ్మ కనిపించింది.

మరైతే మేస్త్రీ చెప్పిందంతా అబద్ధమేనా?

* * *

మూడో రోజు సాయంత్రం —

అప్పల్రాజు యింటికొచ్చిందే తడవుగా, వంటి మీది గుడ్డల్ని గబగబ విప్పి ఉతకడం ప్రారంభించాడు.

"రోజూ ఈ ఉతుకునేట్రా, మీ అయ్య సేసే వోడు కాడా వుజ్జోగం? శవోరం గుడ్డలు కడ్తే మళ్ళీ

శవోరం వచ్చిదాకా అయే!" సూరమ్మకు కొడుకు ధోరణి వచ్చలేదు.

"ఏం సెయ్యమంటావే. ఆ గుంటది రోజా గుడ్డల్ని కరాబు సేత్తోంది. సెంక దింపితే ఏడుపు. ఆలయ్య వాగే సవారి బాగా మరిగింది. గుంటదేడిస్తే సాలు, ఆ యమ్మగోరికి కోపం " అప్పల్రాజు విసుక్కున్నాడు.

మేస్త్రీ గురవయ్యొచ్చాడు "అప్పన్రాజా! ఏటి సేత్తనావురా" అంటూ.

"రా మేస్త్రన్నా. సూడీడి సోద్దెం. పంటిగుంటవి సెంకనేసుకోవడం నీతో రోజంతా రాళ్లు మొయిడం కన్న కట్టమైనట్టు సెప్తుందు" సూరమ్మ మేస్త్రీ గురవయ్యతో ఫిర్యాదు చేసింది.

"నాల్రోజునాగు, సూత్తుందు. ఆడే సదురుకుంటడు" మేస్త్రీ నవ్వుతూ, అప్పల్రాజు తల్లికి ధైర్యం చెప్పాడు.

మేస్త్రీ గురవయ్య కాసేపు ఆ మాటా, ఈ మాటా చెప్పాడు. అప్పలరాజుకు మేస్త్రీ చెప్తున్నదేం వినిపించడం లేదు. వుండుండి మధ్యలో అందుకున్నాడు.

"గవున్నమెంటోల్లన్నవే, ఆళ్ళెవరో నీ కెరికా?"

సందర్భం లేకుండా అప్పల్రాజు వేసిన ప్రశ్నకు మేస్త్రీ వాక్ప్రవాహం ఆగింది.

"ఎవుల్రా?" మేస్త్రీ అడిగాడు.

"అదే మీ వూరొచ్చినారని సెప్పేవు"

"ఆ! ఆ!" మేస్త్రీ జ్ఞాపకం తెచ్చుకున్నాడు.

"నాకు మాతరం ఏటెరికిరా! ఆ యేళ గవున్నమెంటు ఆఫీచర్ల మంజెప్పి మా వూరొచ్చి, యీడెవరైనా 'కంబారితనం' సేత్తుండ్రా అవడిగినార్రా. మాం ఒక పదిమంది ముంటం. పేర్లడిగి, మా కామందుల్తో ఏటో సెప్పారు. కాయితాలు రాయించినారు. తర్వాత మాకాల్తో ఎనాటి చంబంధం లేదనీ, గవున్నమెంటు ఆద్రు పెకారం మేం యిదుదలైపోనామని సెప్పారు. అంతేన్రా- నానీ వూరు పారొచ్చి తాపీ పని నేర్చినాను" మేస్త్రీ చెప్పాడు. మేస్త్రీ యిదివరలో ఈ కథ అప్పల్రాజుకు చాలా మార్లు చెప్పాడు.

అప్పల్రాజు నవ్వాడు. "పీ! మవ్వొత్తి కూలి ముండాకొడుకువి. నీకేటీ తెల్దు" అన్నాడు.

* * *

మర్నాడుదయం మేస్త్రీ పనికి పోవడానికి తయారై తాపీ, గజం బద్ద అందుకుని ముంజూరు దాటుతున్నాడు.

"గురవయ్య మావా!" అప్పల్రాజు పిల్చాడు, బయట నిల్చుని.

మేస్త్రీ అప్పల్రాజును చూశాడు. భుజాన చిన్న పలుగుంది. దానికో చిన్న మూట వ్రేలాడుతోంది. విబ్బరంగా నవ్వుతున్నాడు.

అప్పల్రాజు మీద మేస్త్రీకి రాత్రి నుండి బాగా కోపంగా వుంది. "కూలి ముండాకొడుకని తిట్టి, నీకేటీ తెల్దు" అన్నందుకు.

అప్పల్రాజు నవ్వుతూనే అన్నాడు. "గవున్నమెంటుజ్జోగం మానీసేను. గవున్నమెంటిచ్చిన జీతం డబ్బుల్కి దొరగారింటికాడ అడ్డమైన సాకిరీ సెయ్యడం నా సేతకాదు."

మేస్త్రీ ఏం మాట్లాడలేదు. అతడికి అప్పల్రాజు సంగతి తెలుసు. అయితే, మేస్త్రీకి ఒక విషయం అర్థం కాలేదు. 'ఊరూరూ తిరిగి కంబారోల్ని కామందుల కాడ్నుండి యిదుదల సేయిత్తున్న గవున్నమెంటోల్లు శానా శానా మంచోల్లే. మరైతే యీ దొరల్బంగతేటి? కామందుల కన్నా యీల్లు యేదాకు లెక్కువే సదివినట్టున్నారు. గవున్నమెంటోల్లి కీల్ల చంగతి తెల్దా? అప్పన్రాజు లాంటి వుజ్జోగుల్చేత దొర్లు అడ్డమైన సాకిరీ సేయించుకోడవేటి?'

అప్పల్రాజుకు మేస్త్రీ ఆలోచనలు అర్థమయ్యాయి. "అదంతేలే మావా! మనం సేత్తేనే కద, ఆల్లు సేయించుకుంట్రు" అన్నాడు.

*

### మేనక- కోరిక

విశ్వామిత్ర: మేనకా ఏమి నీ కోరిక?
మేనక: స్వామీ...మీ అందమైన గెడ్డాన్ని నాకు బహూకరిస్తే మన ప్రేమకు గుర్తుగా నా జడకు సవరంగా వుంచుకుంటాను.

— డా. వేసారపు మాధవయ్య


## Ram Kolluri CFP

A fee based portfolio manager, offers:

Objective investment advise
Low-risk portfolios & competitive returns
A strong & successful track record
Suitable for pension plans & personal portfolios
Free initial consultation & portfolio review

1-800-637-9955

Individual Asset Planning Corporation
Registered Investment Advisors
234 Nassau Street
Princeton, NJ 08542

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859



# TINT OF GOLD, CO.

**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**



ITS

## Independent Travel Services

We Handle:

Itinerary Planning

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs

Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant



# MOVIE TIME

42-92 Main ST., FLUSHING, N.Y. 11355

**718 539 2214**

ORIGINAL

TELUGU MOVIES

WE DO CONVERSION:

PAL ↔ NTSC

WITHOUT COLOR DROP

WE CARRY

TAMIL, MALAYALAM & KANNADA
ALSO

WE SHIP BY U.P.S.

# హరిప్రియ

—సత్యవాడ సోదరీమణులు

హరిప్రియ తను చెప్పబోయే హరికథలోని రసవత్తరమైన సన్నివేశాలు మరోసారి సాధన చేసుకుంటోంది. గొంతులోని మాధుర్యం శ్రుతి చెడకుండా భావయుక్తంగా పలకగలగాలి. అభినయం కూడా జాగ్రత్తగా చూసుకోవాలి.

ఏమిటో? తను సరిగా చెప్పగలిగితే పేరువస్తుంది. జీవనోపాధికి ఓ అవకాశం ఏర్పడుతుంది. తను మొదటిసారే సరిగా చెప్పలేకపోతే.. ఆ పైన ఊహించలేకపోయింది.

తను చేపట్టిన కళ కనీసం తనకు కుటుంబ పోషణకైనా ఉపయోగపడాలి. ఓ గంట తర్వాత గది నుంచి బయటకు వచ్చిన హరిప్రియ. "అమ్మా! టైము కావస్తోంది. ఇక నే వెళ్ళాలి" అంది. "ఒక్కదానివే వెళతావా? వచ్చేటపుడు ఎంత రాత్రి ఔతుందో?" "మరేం చెయ్యనమ్మా? తమ్ముళ్ళిద్దరూ తీరికలేదన్నారు. చెల్లాయిలు కూడా రావటానికి అవదన్నారు. అయినా ఇప్పుడు నాకేం భయం." హరిప్రియ తయారై బయలుదేరింది. అలా ఆడపిల్ల ఒంటరిగా హరికథ చెప్పడం కోసం వెడుతుంటే అన్నపూర్ణమ్మ మనస్సు ఏదోలా అయిపోయింది. ఏమిటో తనకు భగవంతుడు ఇలాటి స్థితి ఎందుకు కల్గించాడో? ఆవిడ కళ్ళల్లో కన్నీటిబొట్లు నిలిచాయి. పోనీ తనే కూతురికి తోడుగా వెళ్ళవలసిందేమో! కానీ ఎలా? నిట్టూర్చుతూ లోపలికి వెళ్ళిపోయింది.

తంబూరాశ్రుతి. ఆ శ్రుతిలో నెమ్మదిగా లీనమవుతోంది. వయొలెన్. మృదంగం శ్రుతి సర్దుకున్నది. హరిప్రియ గొంతు సవరించుకుంది. వినడంకోసం వచ్చిన ప్రేక్షకులకు, భగవంతునికి ఒక్కసారి నమస్కరించింది. "మీరిక ప్రారంభించవచ్చు" ఓ కంఠం నెమ్మదిగా పలికింది. తనకు దూరమైపోయిన తండ్రికి మనస్సులోనే నమస్కరించుకొని కథాప్రారంభం చేసింది. హరిప్రియమాధుర్యభరితమైన కంఠస్వరం. పలుకులోని తీయదనం. సంగీత ప్రావీణ్యత రసభరితంగా చెబుతున్న తీరు శ్రోతలను మరపించి అయిదారు గంటల సమయం అరక్షణంలా గడిచిపోయింది. పూర్తయ్యాక అందరూ హరిప్రియని ఎంతగానో అభినందించారు. "ఇంత చక్కని కథా కాలక్షేపం ఎక్కడా వినలేదు.... వయస్సులో ఏమంత పెద్దది కాకపోయినా ఎంత చక్కగా చెప్పింది.. ఏమి గాత్రమాధుర్యం! ఈ అమ్మాయికి మంచి భవిష్యత్తుంది ...." ఇలాంటి మాటలు జనంమధ్య నుంచి హరిప్రియకు కర్ణపేయంగా విన వస్తున్నాయి. ఎంతో సంతోషంగా అనిపించింది ఆమెకు. కాస్సేపటి తర్వాత కథాకాలక్షేపాన్ని ఏర్పాటుచేసిన పెద్దల దగ్గర పారితోషికం అందుకొని ఇంటికి బయలుదేరింది ఆటోలో. ఇల్లు చేరుకునేసరికి అర్ధరాత్రి దాటిపోయింది. అన్నపూర్ణమ్మ మాత్రం కూతురి కోసం ఎదురుచూస్తూ కూర్చుంది. హరిప్రియ రాగానే "అమ్మయ్య వచ్చేశావా తల్లీ" అంది. ఆప్యాయంగా "బావుందమ్మా నేనేమైపోతానని కాస్సేపటికేబెంగపెట్టేసుకున్నావు?" అంటూ నవ్వేసింది. "ఇదిగోనమ్మా! నీదగ్గరవుంచు. తొలిసారిగా నాకు లభించిన పారితోషికం. ఇంక కొన్నాళ్ళు ఎలా గడుస్తుందా అన్న దిగులు లేదు. ముఖ్యమైన అవసరాలు చూడు. రేపు బజారు కెళ్ళి ఇంటికి కావలసినవి తీసుకొస్తా. త్వరలోనే ఇలాంటి మరో అవకాశం వస్తే అదృష్టవంతులమే!" హరిప్రియ తన చేతుల్లో ఉంచిన డబ్బును భగవత్ ప్రసాదంగా భావించి కళ్ళ కద్దుకుంది అన్నపూర్ణమ్మ. హరిప్రియ ముఖం కడుక్కొని బట్టలు మార్చుకొని వచ్చేసరికి అన్నపూర్ణమ్మ భోజనం వడ్డించింది. "నాకు ఆకలిగా లేదమ్మా! ఈ పూటకు ఇంకేం వద్దు" "అదేమిటే కాస్త ఎంగిలిపడు. పోనీ కొద్దిగా పాలైనా లేవు రేపటి నుంచీ బాకీ తీర్చేస్తే పాలవాడు పాలుపోస్తాడు" తల్లి బలవంతానఅన్నం తినిపించింది. హరిప్రియ వెళ్ళిపడుకుంది బాగా అలసి వుండడంవల్ల వెంటనే నిద్రపట్టేసింది. అన్నపూర్ణమ్మ మనసుమాత్రం పాతజ్ఞాపకాలతో బరువెక్కిపోయింది. నిద్రపోతున్న హరిప్రియను ప్రేమగా ఒక్కసారి చూసింది నిన్న మొన్నటివరకు హరిప్రియ పెళ్ళిగురించి తనూ, ఆయనా ఎన్ని బంగారు కలలు కన్నారని! ఎంతో ధనవంతుడు. ఓ పెద్ద ఆఫీసరు హరిప్రియకు భర్త కావాలని తను అనుకుంటే. విద్యావంతుడు, వినయసంపన్నుడు హరిప్రియనుచేపట్టాలని కన్నతండ్రి ఆశించేవాడు. భర్త తలపులో మెదలగానే అన్నపూర్ణమ్మకు దుఃఖం వచ్చింది. అత్తవారింటికి వచ్చినప్పటినుంచి తనకు ఎంతగానో ప్రేమానురాగా లందించి కన్నవారిని మరిపించిన భర్తగా నారాయణరావు రూపం ఆమె కళ్ళల్లో కదలాడింది. "ఆయనే జీవించి వుంటే తనకీరోజు ఇన్నిసమస్యలు కలతలూ వుండేవా?"

ఆ దంపతులకెప్పుడూ సంసార జీవితం నిస్సారంగా అనిపించేది కాదు. ఆర్థిక ఇబ్బందులైనా, మరే ఒడిదుడుకులైనా చిత్తస్థైర్యంతో చిరునవ్వుతో నెట్టుకు పోయేవారు. ఐదుగురి బిడ్డలకు జన్మనిచ్చి, అందరిపట్ల తమ బాధ్యత నెరవేర్చటానికి ప్రయత్నించేవారు. "హరిప్రియ కైతే చదువు అంటే ఆసక్తి లేకపోయినా ఆయన ప్రోత్సాహంతో ఇంటరు పూర్తి చేసింది. అప్పటి నుంచి సంబంధంకోసం అన్వేషిస్తూనే ఉన్నారు. కానీ దానికా మూడుముడులూ పడే అదృష్టం లేదేమో! ఇలా జరిగింది. పదవీకాలం ముగియకుండానే హటాత్తుగా ఆయన తననూ బిడ్డలనూ దిక్కులేని వాళ్ళను చేసి వెళ్ళిపోయారు. ఇప్పుడు తనకూ, హరిప్రియకూ ఒకటే దిగులు. ఈ లేమిని ఎలా నెట్టుకు రావడం. ఈ పిల్లల బ్రతుకులను ఎలా ఒక గమ్యం చేర్చటం! హరిప్రియ ఈ బాధ్యత తనపైన వేసుకుంది. తండ్రి ముచ్చటపడి చెప్పించిన హరికథలు ఇపుడు తన జీవితానికి, కుటుంబ భవిష్యత్తుకి ఆసరా కాగలవని తోచింది. ఆ మాటే తనతో అంది. చిన్నప్పటినుంచీ శ్రావ్యమైన కంఠస్వరమని. హరిప్రియ సరదాపడి హరికథలు నేర్చుకుంటే తను అడ్డుచెప్పలేదు. ఆడపిల్లకనక ఆటా,పాటగా అభ్యాసంచేస్తూ ఉంది అనుకుంది అప్పట్లో! కానీ ఈరోజు పదిమంది ఎదురుగా హరికథలు చెప్పి తన కూతురు సంపాదించవలసిన అవసరం కలిగింది ...."తీవ్రమైన ఆలోచనలతోనే ఆ రాత్రి తెల్లవారిపోయింది.

హరిప్రియ సంపాదనతో రోజులు సాఫీగా గడిచిపోతుంటే అన్నపూర్ణమ్మ ఆమెని గురించి మళ్ళీ ఎప్పుడూ అలా తీవ్రంగా ఆలోచించలేదు. కొడుకు లిద్దరూ ప్రయోజకులై హరిప్రియ చేతులమీదగానే ఉద్యోగాలు సంపాదించి సతీమణులతో తమ జీవితాలను స్థిరపరచుకున్నారు. హరికథలు చెప్పటం ప్రారంభించిన కొద్ది కాలానికే ఎంతో కీర్తిని ఆర్జించ గల్గిన హరిప్రియ అహోరాత్రులూ శ్రమించి లోటు లేకుండా సంపాదించడం వల్ల చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు కూడా వున్నంతలో సజావుగానే చేసెయ్య గల్గింది నిజానికి అన్నపూర్ణమ్మకి ఇప్పుడు ఎలాటి దిగులూ లేదనే చెప్పాలి. మగపిల్లలు ప్రయోజకులు కాగలిగారు. తను కన్న స్త్రీ సంతానంలో ఇద్దరు హాయిగా సంసారాలు చేసుకుంటున్నారు. ఎటూ మిగిలింది హరిప్రియే. కానీ ఆ విషయం అన్నపూర్ణమ్మకు పదే పదే గుర్తుకురాదు. పెద్ద కోడలు ఉద్యోగం చేస్తున్నది కనక పిల్లల సంరక్షణకు అన్నపూర్ణమ్మను వచ్చేయమంటే. ఆడపిల్లను ఒంటరిగా వదిలేసి వెళ్ళితే లోకం ఏమనుకుంటుందో అని కొద్దిగా సంకోచించినా కొడుకు కోడలు మాట తీసెయ్యలేక వెళ్ళిపోయింది. ఆ జీవితమే హాయనిపించింది ఆమెకు. హరిప్రియ ఆమె తలపులలో నుంచి పూర్తిగా దూరమైపోసాగింది. పున్నామనరకం నుంచి రక్షించేవాడు కొడుకు! కొడుకు కోసం ఏమైనా చెయ్యాలి అనుకొని ఆత్మవంచన చేసుకోసాగింది.

హరిప్రియకు ఆశ్చర్య మనిపించింది. తనవాళ్ళందరూ తననెలా వదిలేశారు. తనవల్లే ప్రయోజకులైన తమ్ముళ్ళు, తనమూలంగానే ఇల్లాళ్ళయి జీవిత సౌఖ్యాలన్నీ అనుభవిస్తూ ఇల్లు దిద్దుకుంటున్న చెల్లెళ్ళూ తండ్రి పోయినప్పటి నుంచీ బాధ్యతంతా తనకే అప్పగించి ప్రశాంతంగా మిగిలిన వాళ్ళకు. తనవల్లే వాళ్ళ భవిష్యత్తు సుఖమయం చేసిన తన తల్లికీ- వీరందరికీ తనేమీ కాకుండాపోయిందా? తనకిక మిగిలింది ఒంటరి జీవితమేనా?

తనవాళ్ళందరి కోసం బ్రతికి తనకంటూ జీవితంలో ఏమీ మిగుల్చుకోలేక పోయింది. పందిరితోడుకోసం పాకులాడుతున్న తీగలా ఆమె మనసు తోడుకోసం వెతుక్కోసాగింది. ఒంటరి జీవితం ఆమెకు వెగటుగా అనిపించింది. వెంటనే ప్రయాణమై కొంతకాలం గడపాలని పెద్దతమ్ముడింటికి వెళ్ళింది. అతినాగరికంగా జీవితాలను గడుపుతున్న వాళ్ళకు హరిప్రియ ఉనికి భరింపరానిదిగా అనిపించింది. ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించిన హరిప్రియను ఆప్రాంతంవారుకూడా హరికథలు చెప్పమని అడగటంతో ఆ భార్యాభర్తలకు చికాకు కల్గింది. "అక్కా! నువ్వు మాతో ఉంటే అభ్యంతరం లేదు కాని. ఈ పిచ్చి పిచ్చి వేషాలన్నీ మానేయి. అమ్మతోపాటు ఇంట్లో ఉండు!" అన్నమాట ములుకులా హరిప్రియ మనస్సును గాయపరచింది. అవమానాన్ని భరించలేక చిన్న తమ్ముని దగ్గరకు వచ్చేసింది.

ఆ ఇంట కూడా ఇంచుమించు అదే పరిస్థితి కలవరపెట్టసాగింది. అవకాశం లభించినపుడు తన కళా జీవితానికి దూరంగా వుండలేకపోతూంది. ఓ సారి ప్రక్క గ్రామంలో హరిప్రియ ప్రోగ్రాం ఇచ్చి వచ్చేసరికి తమ్ముడు మరదలూ మండి పడ్డారు. "అక్కా! నువ్వు మరెప్పుడూ హరికథలు చెప్పొద్దు అది మాకు ఎంత అగౌరవమో తెలుసా! నువ్వు ఎక్కడో దూరానఉండి హరికథలుచెప్తున్నావంటేనే మాకు తలకొట్టేసినట్టు వుంటుంది. ఇకఇక్కడే ప్రారంభించేశంటే మా పరువు ప్రతిష్టలు ఏం కావాలి?" నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న తమ్ముడిని చూస్తూంటె హరిప్రియ హృదయం బాధతోనూ కోపంతోనూ రగిలిపోయింది. ఆపుకోలేక "నేనిప్పుడు అంత కానిపని ఏం చేశాను? మత్తుగా తాగి మన సంస్కృతి సభ్యతలను మరచిపోయి బయట క్లబ్బుల్లో నాట్యాలు చేయటం నాగరికత అనిపించుకుంటుందా? మనసంస్కృతికి ప్రతిబింబాలయిన కళలను చేబట్టటం వల్ల పరువు ప్రతిష్టలు భంగపడిపోతాయా" అంది ఆవేశంతో. "అవన్నీ అనవసరం! నీకు ఇష్టమైతే మా ఇంట వంట మనిషిగా వుండు! లేదంటే నీ దారిన నువ్వెళ్ళు!"

హరిప్రియ సహించలేకపోయింది. మర్నాడు ప్రయాణం కాబోతుండగా తన పేర రెండు వుత్తరాలు వచ్చాయి. తను వాళ్ళ దగ్గరకు కూడాఎక్కడ వచ్చేస్తుందో అని భయపడి కాబోలు పాపం చెల్లెళ్ళు ఇద్దరూ చెరో వుత్తరం వ్రాశారు. రెంటి సారాంశం ఒక్కటే. హరికథలు చెప్పే దాని చెల్లెలివని. భర్తలు ఇప్పటికే చులకనగా చూస్తున్నారు." దయచేసి మమ్మల్ని మరచిపో!" హరిప్రియకు నవ్వు వచ్చింది. వాళ్ళు రమ్మన్నా తను వెళ్ళదు. పాపం ప్రయాసపడి రావద్దని రాసేరు. ఏ కళ. వాళ్ళంతా చక్కగా జీవించటానికి పూలబాట వేసిందో. ఆ కళను ఎంతగానో ఏవగించుకుంటున్నారు. వాళ్ళ కోసం సంపాదించటానికి తను ఈ కళను చేపట్టిన రోజుల్లో ఎన్ని ఎదుర్కొంది. అప్పుడు కుటుంబపోషణ కోసమే అనిపించినా ఇపుడు కళారాధనే తన జీవితం.

హరిప్రియతనవూరు వచ్చేసింది. ఆ రోజే మళ్ళీ అక్కడ తన కథా కాలక్షేపం ఏర్పాటుచేశారు. ఎప్పటిలా శ్రోతలను ఆకట్టుకున్నా తన మనస్సు మాత్రం మనస్సులో లేదు. జీవితంలో ఏదో వెలితి తోస్తూంది. ఆలోచిస్తున్న హరిప్రియను ఓ వ్యక్తి అభినందించటానికి ఆమె దగ్గరకు వచ్చాడు. అరవయ్యేళ్ళు పైబడ్డ అతనిని చూడగానే హరిప్రియకు ఎందుకో పూజ్య భావం కల్గింది. వినమ్రంగా నమస్కరించింది. ఎంతగానో మెచ్చుకొని ఆశీర్వదిస్తుంటే ఏదో పులకింతగా అనిపించింది. నువ్వు ఎక్కడ నేర్చుకున్నావని ప్రశ్నం

# అసమర్థుని జీవయాత్ర

ఆకలిగావుంది. యింకా లంచ్ అవర్ కాలేదు.

ఫైళ్ళు సర్దుతూనే వున్నా వాటి మీదికి మనసు పోవడం లేదు. ముళ్ళమీద కూర్చు న్నట్టుంది. నిమిషాల ముల్లు అసలు కదులు తున్నట్టే లేదు.

ఎదుటి సీట్లో అతను ఎవరితోనో సంభా షణ సాగదీస్తున్నట్టున్నాడు. అంటే లంచ్ ఖర్చు ఆ ఆగంతకునిమీద రుద్దే వాతావరణం క్రియేట్ చేయబడుతోందన్న మాట. వెధవ ఆకలి.

అలా అనుకోవడం ఈ రోజుకు ఇదివరో సారి. ఒంటె ఒకసారి నీళ్ళు తాగితే ఆరెన్నెల్లి దాకా సంచీలో అపుకోగలదట. మనుషులు మాసానికోసారి వారానికోసారి తినాలి ఆకలికాకుండా వుండేట్టుంటే ఎంత బాగుం డేది ?

అలా అయితే ఈ హోటళ్ళూ. ఈ పెళ్లాలూ. ఏం కా-లి? అసలు అలా జరిగితే మానవ చరిత్ర ఎలా వుండేదో అప్పుడు ఈ స్థితిలో మళ్ళీ ఏం కోరిక పుట్టేదో ?

వెధవది మూడు పూటలా తిండి తినాల్సిం దేనాయె తిండి తినాలంటే ముప్పొద్దులా యిల్లూ, సంసారమూ. వంట చేయడానికి పెళ్ళామూ. పిల్లలూ. బొచ్చూ. బొకెలు. స్టవ్వూ. గ్యాసూ. బియ్యమూ. కూరగాయలూ. పప్పులు ఉప్పులూ. పుద్దెర కాతాలు వడ్డికి పావుసేరు దరలూ—వెధవ తిండి యిరవై నాలుగ్గంటల్లో ఎంత కాలాన్ని మింగేస్తోంది!

గ్యాసుకూ. చక్కెరకూ. బియ్యం కూ సైకిల్ మీద కూరగాయలకు పరుగు. బొల్లు తోమడం. యిల్లు వూడ్వడం నీళ్ళు చేదడం ప్లేట్లు కడగడం. వంట చేయడం -అబ్బ! ఎంత పని!

ఇంత చేస్తూ వెధవది యింకా ఆఫీసు డ్యూటీ చేయాలి!

మళ్ళీ ఆకలి గోకేస్తుంది. ఎవడేనా పార్టీ వస్తే బావుండు.

అసలు ఎదుటి వ్యక్తి గూర్చి పట్టించుకో వడమే తక్కువై పోయింది. (అలా పట్టించుకోని వాడికి యిలాంటి ఆలోచనలు వస్తాయా!) ఛ ఛ యింతమందిలో కనీసం ఒక్కడు మీల్సుకు రమ్మని పిలువడు.

అసలు యింట్లో పెళ్ళానికి లేనపుడు బయ టోళ్ళనంటే ఏమొస్తది? చెల్లెకు సీరియస్‌గా వుందని తెలియంగానే ఆదరబాదర బట్టలు సర్దుకొని ఉరికినంక యిక ఎవరు పట్టించు కొంటారు.

కరువులో అధికమాసం అన్నట్టు అక్క రకురాని చుట్టాలు ఎన్నడు పెండ్లికి పేరం టానికి పిలువని బావతుగా వచ్చి మూడు రోజులు మెక్కి తినిపోయేవరికి చేసిన బియ్యం గ్లాసెన్నర మిగిలినై.

అవిగూడ తినే పాటిగాల్లే. పూర్తిగా అయిపోతే మల్ల కొనుక్కురావల్సి వత్తదను కొని అద్దా పుడాయించినట్టున్నాఁ ఆ ఆగంతకుడూ. ఎదుటి సీట్లో అతనూ...

ఛీ ఛీ! వెధవ బుద్ధి! (ఎదుటివానిది) ఎపుడు వాడికి ముందికి టోపీ వేయాలనే ధ్యాస. ఆ బతుకు అసలు బతక్కపోతేనేం (ఎవరు?)

వాడి గుణం ఇంతకుముందు తెలియందా! సంస్కారం లేని బ్రూట్! వెళ్తూ వెళ్తూ పిలవనన్నా పిలవడు. వాడి సొమ్మేంం పోయిందీ కంపెనీ కోసం రమ్మని పిలిస్తే.

వెధవకి వద్దన్నా వెంట వచ్చి మెక్కి తిని తన పార్టీ పనియివ్వాల్సిన చోట హోటల్ బిల్ మనసులో వుంచుకుని అయిదు యిచ్చేట్టు యితఁల యిన్‌కం మీద దాడి చేయడం మాత్రం తెలుసు.

ఆకలి— ఈర్ష్య— అసూయ—నీరసం — ద్వేషం-కాళ్ళు పీకడం—

"నమస్తే సార్"

వెధవ నమస్తే ఎందుకోసం పెడ్తు న్నారో తెల్సులే అన్నట్లుగా "నమస్తే".

"రైతు కూలీ సంగం రాష్ట్రస్థాయి రెండవ మహాసభలు కరీంనగర్‌లో జరుగు తున్నాయి విరాళాల కోసం వచ్చాం సార్"

ప్రతి వెధవా విరాళాల కోసం వచ్చేవాడే మీ దు మి క్కి లి ఎం తో ప్రజాసేవ చేస్తున్నట్లు పెద్ద పోజొకటి అని లోపలా.

'హి! హి! ఉద్యోగం కదండీ మేమేం యివ్వగలం ? పెద్ద పెద్ద బిజినెస్‌వాళ్ళను. కాంట్రాక్టర్లను అడిగితే బావుంటుంది' పైకి మాట్లాడింది మాత్రం యిది.

"వాళ్ళ దేముంది సార్ ! మనల్ని దోచి మనకిస్తారు. మీరైతే కష్టపడి సంపాది స్తున్న డబ్బు కాబట్టి మీరెంతిచ్చినా దాని విలువ గొప్పది సార్ ! ఎందుకంటే రైతు కూలీల గూర్చి మీరు ఆలోచించడం ముఖ్యం సార్." మీ ఉద్యోగ సంఘాల్లాగే వాళ్ళూ పెట్టుకోవడానికి ముందుకు వస్తు న్నందుకు చేయూత నివ్వాలి మనం

వెధవ సభలనెవడు పెట్టుకోమన్నాడు! సభలతో ఏం సాధిద్దామని! ఊరుమీద పడి దోచుకోవడానికి కాకపోతే

'పస్తు దాటితే మా చేబులు ఖాళీ మా బతుకే కాలీ! అంతే కదండీ'

'నిజమేననుకోండి కాదనం. కాని మీ రివ్వాలనుకుంటే ఎల్లైన యివ్వగలరుసార్. మీ బాబుకు జ్వరమొస్తేపైసల్లేవని మందులు కొనరా? మనసుంటే మార్గముంటది సార్'

వెధవలు వదిలేట్టు లేరే

గీతా యజ్ఞంకోసం తలా యిరవైయైదూ, సీతారామ స్వాములవారి కళ్యాణం కర్చు ఈ నెల్లోనే మీద పడ్డాయండి. అదేదో స్విమ్మింగ్‌పూల్ కట్టించడానికి బెనిఫిట్ షో పెట్టారు. దాని బాపతుకింద ఓ యిరువైయైదు లాక్కుపోయారండీ! ఈ నెలలో లోటు బడ్జెటైంది సార్! సారీ"

"సారీ" యింగ్లీషు పదంలో కొసనాలుక మీంచి ఎంత సారీ చూపించొచ్చు!

"మనం తినే తిండి గింజలు వాళ్ళ శ్రమ ఫలితం సార్. మీలాంటోల్లు మాలాంటోల్లు లోకంలో అందరు పనిచేయడం బందు చేసినా ఏంకాదు గాని వాళ్ళు పనిచేయడం బందుజేస్తే మనం ఎంతపనిచేసినా మూ తి కా డి కి మూ డు మె తు కు లన్నరావు. మనం కాగితాల మీద ఎంత రాసినా ఒక్కగింజను సృష్టించలేం సార్... వాళ్ళు ఎండనక వాననక...." వెధవలు గీతోపదేశం చేసేట్టున్నారు.

"ఆఫీసుకొచ్చేప్పుడు పైసలు వెంట ఎందుకు తెచ్చుకుంటారు సార్. ఏమనుకోక పోతే గీ పావులా వున్నది."

పీడావిరగడైంది ఎవడేనా పార్టీవస్తా డేమో అనిచూస్తే ఎదురు పార్టీ వచ్చింది.

ఆకలి దంచేస్తోంది.

లోపలనించి పిలుపు వినబడింది.

"ఏమయ్యా? యిది ఇలాగేనా ఏడ్చేది. పైనించి ఛార్జిమెమో యిచ్చారు. శాంక్షన్ చేసేప్పుడు అన్నీసరిగ్గా వున్నాయో. లేదో చూసుకోవద్దా? మెమోకు మూడ్రోజుల్లో జవాబు రాసియ్యి. తొందరగా పంపాలి."

'దొంగవేషాలు వెయ్యకురా! జేబులు నింపుకొని శాంక్షన్ చెయ్యమని చెప్పింది నువ్వు కాదా! పైసలు నీ వంతు మెమోలు నా వంతా' అని మనసంతా వుడుకుతోంది.

"సర్! సర్!" ముఖం జేవురించింది.

ఆ సాయంత్రం మనసేం బావులేదు. మెమో సూటిగా వుంది జవాబు ఏ కొంచెం అజాగ్రత్తగా ఇచ్చినా మొదటికే ప్రమాదం.

బార్లో యిరవైయైదు రూపాయల చమురు విడిస్తేగాని మెమో మూడ్ వదల్లేదు.

ధైర్యం వుంటే ఆ మెమోకుసూటి జవా బుగా అధికారి ఆదేశాల మేరకు శాంక్షన్ చేయబడింది అని రాయగలిగితే!

వాయమ్మో!

అలా అయితే బార్లో ఖర్చయిన పాతికా, అధికార్లు మొహమాటపెట్టి వసూలుచేసిన గీతాయజ్ఞం, సీతారామకల్యాణం, స్విమ్మింగ్ పూల్‌కిచ్చిన విరాళాలు కూడా మిగిలేవి కావూ!

వెధవ యజ్ఞాలూ, కళ్యాణాలూ స్విమ్మింగ్ పూల్సు ఎవడిక్కావాలి! ఉన్నొక్క పెళ్ళానికి మంచి చీర కొందా మంటే పైసలు గతిలేవుగానీ!

ధైర్యంలేని మనిషికి దండుగులెక్కువ.

నిద్దర్లో కలవరింతలు-తెల్లవారి తాగింది కక్కులింతలు. ఆఫీసుకు లీవు పంపడం. మెమో భయానికి జ్వరం అందుకున్న దన్నారు అందరు.

అన్నం తినబోతే పావులబిళ్ల గొంతులో అడ్డం తట్టుకున్నట్టుంది. వారం రోజులు మరి లేవలేదు.

—బి. ఎస్. రాములు

# కలహం

ఆగ్రహంతో గౌతమ్ అణువణువు మండి పోతోంది. నెల క్రితం భార్య చేతికి అయిదు వందలు ఇచ్చాడు దాచిపెట్టమని. ఇప్పుడా డబ్బుతో అవసరం వచ్చి అడిగితే పట్టుచీర కొనుక్కున్నానని కులుకుతూ చెప్తుంది. చెల్లెలి పెళ్ళికయిన అప్పు సగ మయినా తీరక తను సతమతమవు తున్నాడు. మనం అతి సామాన్యులం. ఆకా శానికి కోరికల నిచ్చెన వేయక వున్నదాంతో తృప్తిగా జీవించడం నేర్చుకోవాలని ప్రతి నిత్యం చిలక్కి చెప్పినట్లు చెప్తూనేవున్నాడు బాధ్యత ఎరిగిన గృహిణి అయితే ఇలా చేస్తుందా? డబ్బు కళ్ళ జూడగానే ముందు వెనుకలు చూడకుండా చీరకొనేయడమేనా ? ఇప్పుడు ఉన్నపళంగా అంత డబ్బు ఎక్కడనుంచి తేవడం ?

కోపంతో మండిపడ్తూ అభోజనంగా ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

లంచవర్లో అందరూ టిఫిన్‌బాక్సులు తెరచి టిఫిన్ మెక్కుతుంటె సీరియస్‌గా ఫైలు చూస్తున్నట్లు నటిస్తూ తన సీట్లోనే కూర్చుండిపోయాడు. అసలే ఆకలికి తాళ లేదేమో శోషవచ్చేలాగుందతడికి. కాంటీ నుకి వెళదామంటే పొద్దున కోపంలో పర్సు మరచిపోయి వచ్చేశాడు. ఎవరినయినా అడుగుదామంటె మొహమాటం. ఆకలి పేగుల్ని మెలితిప్పేస్తుంటే భార్య మీద కోపం రెట్టింపయింది. ఎలాగో అయిదు గంటలయింది. ఆఫీసునుంచి బయట పడ్డాడు. రోజూ చేతిలో మల్లెపూలతో హుషారుగా వెళ్ళేవాడు ఆ రోజు చిటపట లాడుతూ ఇంట్లోకి అడుగుపెట్టాడు. లోపల పేము కుర్చీలో కూర్చుని ఉన్న తండ్రిని చూడగానే అతడి మొహంలో విసుగు కోపం మంత్రించినట్లు మాయమయింది.

"ఎప్పుడొచ్చారు నాన్నా?" ఆప్యాయంగా అడిగాడు.

"నేనొచ్చి ఇలా కూర్చున్నాను. నువ్వొ స్తున్నావు. నువ్వేమిటి అలా నీరసించి పోయావు. ఆఫీసులో పని ఎక్కువయిందా?" అని కొడుకుని పరామర్శించి. "అమ్మాయ్. రేణూ, అబ్బాయి వచ్చాడు. చూడు." అని కోడల్ని కేకేశారు.

రేణుక రెండు ప్లేట్లలో సమోసాలు, కాజూ పకోడీలు తెచ్చి పేము టీపాయ్ మీద ఉంచి. "తీసుకోండి మామయ్యా!" అంది.

గౌతమ్ భార్యను చూశాడు.

ఆమె కళ్ళల్లో దైన్యం చూసి అతడి మనస్సులో కాఠిన్యం కొద్దిగా తగ్గింది.

తండ్రీ కొడుకులు మాట్లాడుతూ టిఫిన్ తిన్నారు. తండ్రి రాకుంటె ఎంత ఆకలిగా ఉన్నప్పటికి గౌతమ్ టిఫిన్ ప్లేటుకేసిఅసలు కళ్ళెత్తి చూసి వుండేవాడు కాదు. ఇప్పుడు తండ్రికోసం అన్నట్లు కోపాన్ని దిగ మింగి తనకెంతో ఇష్టమయిన సమోసాలు. పకోడీలు మామూలుకంటె ఎక్కువే తినే శాడు

కాఫీ తాగాక బలరామయ్యగారు. "ఇహ నేను వస్తానర్రా. కోర్టు పనిమీద వచ్చాను. మిమ్మల్ని చూసిపోదామని ఇలా వచ్చాను" అని లేచారు.

గౌతమ్ వున్న టౌనుకి పది మైళ్ళ దూరాన వున్న గ్రామంలో అతడి తల్లి దండ్రుల నివాసం.

"ఎప్పుడొచ్చినా కాళ్ళమీద తడి ఆర కుండా బయలుదేరి వెళ్ళిపోవాలా మామయ్యా?" నిష్ఠురంగా అంది రేణుక.

"ఏం చేయనమ్మా. నేను వెళ్ళకుంటె మీ అత్తయ్య ఒక్కత్తి కష్టపడుతుంది."

"పద్మ ఉందిగా. ఒక్కరోజు ఎలాగో సర్దుకుంటారు." అని ఒక విధంగా బలవం తంగా మామగారిని ఆపుచేసేంది రేణుక గౌతమ్‌కి కోపం వస్తే ఒక పట్టాన శాంతిం చడు. అతడిని ప్రసన్నం చేసుకోవడం అంత సులభం కాదని ఆమెకు తెలుసు. మామగారు ఉంటే ఆయన కోసమైనా భర్త తనతో మామూలుగా ఉండవచ్చునన్న ఆశాభావంతో మామగారి ప్రయాణం ఆపు చేసింది.

ఆమె ఆంతర్యం పసిగట్టాడు గౌతమ్. లోలోపల నవ్వుకున్నాడు.

తండ్రీ కొడుకులు మాట్లాడుతూ ఆరుబయట కూర్చున్నారు.

"మామయ్యా. వంటయింది. లేచి స్నానం చేయండి మళ్ళీ చల్లారిపోతే మీకు బాగుండదు" రేణుక అంది.

మాటలు చాలించి లేచారు తండ్రీ కొడు కులు. ఇద్దరికీ కొసరి కొసరి వడ్డించింది రేణుక.

ముద్ద ముద్దకు కోడలి వంటను మెచ్చు కుంటూ తృప్తిగా భోంచేశారు బలరామయ్య గారు. గౌతమ్ కూడా సుష్టుగా భోంచేశాడు. రేణుక వదనం వికసించింది తనూ భోంచేసి వంటిల్లు సర్ది మామగారికి పక్కవేసి ఆయన పడుకున్నాక గోడగడియారం పది గంటలు కొడ్తుండగా గదిలోకి అడుగు పెట్టింది.

ఆమె రాకకోసం అసహనంగా ఎదురు చూసున్న గౌతమ్ ఆమె గదిలోకి అడుగు పెట్టగానే నిద్ర నటించసాగాడు.

రేణుక వెళ్ళి పక్కనే పడుకుని మీద చెయ్యివేస్తూ. "అప్పుడే నిద్రా?" అంది గోముగా. ఆమె చేతిని విసిరికొట్టి అటు తిరిగి పడుకున్నాడు గౌతమ్.

పొద్దున్నుండి గుండెల్లో అణచిపెట్టు కున్న దుఃఖం ఏడుపురూపంగా బయటికి తన్నుకు వచ్చేసింది రేణుకకు. దిండులో

## ఇదో రకం!

ఓసారి పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో బరంపురం నుంచి వైజాగ్ వెళ్తున్నాను. ఇచ్ఛాపురం స్టేషన్‌లో నేను కూర్చున్న కంపార్ట్‌మెంట్‌లోకి నలుగురు పెద్ద మనుషులు ఉరుకులు. పరుగులతో దూరారు. కంపార్ట్‌మెంటులో అంతగా రద్దీ లేదు ఆ నలుగురు వచ్చి నా ముందే కూర్చున్నారు.

"రోజూ రెండు గంటలు లేటుగా వచ్చే ఈ వెధవ ట్రైను ఈ రోజు ఒక్క గంట లేటులోనే వచ్చేసింది. మనం బయలుదేరామనికాబోలు" ఆశ్చర్యంగా అన్నాడు బొద్దు మీసాలసామి. మిగతా ముగ్గురూ వంత పాడారు.

బొ మీ ఆసామి కళ్ళీ లాల్చీ జేబులోంచి ఒక పొగాకుచుట్ట తీసిముట్టించాడు. కిటికీ ప్రక్కగా కూర్చుంటే తనకు సదుపాయంగా వుంటుందని. నేను కూర్చున్న చోటు తనకు కావాలని అభ్యర్థించాడు కాదనలేకపోయాను. అతను. నేను సీట్లు మారాం.

తమ బంధువుల అబ్బాయి పెళ్ళికి సింహాచలం వెళుతున్నట్లు నేను అడగకపోయినా నాతో చెప్పారు. పత్రిక పేజీలు తిరగవేస్తూనే వాళ్ళ సంభాషణలు వింటున్నా. వాళ్ళ 'కవిటి' గ్రామం మొదలు ఢిల్లీ వరకు గ్రామసర్పంచ్ నుంచి రాజధాని మంత్రుల వరకు జరుగుతున్న అన్యాయాలు. లంచగొండితనాలపై వాళ్ళ మధ్య చర్చ సాగుతుంది.

వాళ్ళు టిక్కెట్టు కొన్నారా. లేదా అని అనుమానం వచ్చింది.

కాని.... నా అనుమానం తీరేదెలా?

మీరు టిక్కెట్లు కొన్నారా అని అడిగితే మర్యాదగా వుండదు. కాని వాళ్ళు టిక్కెట్లు లేని ప్రయాణీకులన్న నమ్మకం నా లో ఏర్పడిపోయింది.

పలాసా స్టేషన్లో టి టి.ఇ. మా కంపార్ట్‌మెంటు ఎక్కాడు. ట్రైను కదిలింది.

ఆ పెద్దమనుషుల అసలురూపం ఇప్పుడు బయటపడుతుంది

నా అనుమానం నిజమౌతుంది.

నా టిక్కెట్ తనిఖీ అయింది. టిక్కెట్ చూపమని బొ మీ. వైపు చేయి చాచాడు టి.టి ఇ.

ఇక బొ.మీ టిక్కెట్లు లేవని బేల మొహం.... కాదు ఏడుపు మొహం పెడతాడు! తప్పదు! నేను ఎదురుచూసే క్షణం రానే వచ్చింది. అతనివైపు ఆసక్తిగా చూశాను.

"రైలుఛార్జీలు పెరుగుతున్నా టిక్కెట్లు కొనక తప్పుతుందా?" అంటూ ఎంతో దర్జా గా. నిర్లక్ష్యంగా కళ్ళీ లాల్చీ జేబులోంచి టిక్కెట్లు తీశాడు- నా ఆశ్చర్యాన్ని కలిగిస్తూ

నాకు కళ్ళు జిగ్గుమన్నాయి. లెంపకాయ కొట్టినట్టనిపించింది.

అతన్ని నేనెంత తక్కువగా వూహించాను!! నాలో నాకే చాలా సిగ్గేసింది ఎదుటివారిని దొంగలు. ద్రోహులుగా వూహించినందుకు నాలో పశ్చాత్తాపం.

బొ.మీ.టిక్కెట్లు టి.టి ఇ కి ఇవ్వబోతూ వుండే గాలికి ఎగిరి కిటికీలోంచి బయటపడిపోయాయ్ నేను కూడా చూశాను.

"అయ్యో! టిక్కెట్లు" అంటూ గాభరాగా కిటికీలోంచి బయటికి తొంగి చూశాడతను. టిక్కెట్లు ఎక్కడికి ఎగిరిపోయాయో కనిపించలేదు. ఏ భావమూ లేని ముఖంతో ఏం చేయాలో తోచక టి.టి ఇ.ని చూస్తున్నాడతను.

"టిక్కెట్లు చూపించండి" అధికారంగా అడిగాడు టి టి ఇ.

"టిక్కెట్లు... టిక్కెట్లు మీరుచూస్తుండగానే...." కిటికీవైపు చూస్తూనే జరిగిన విషయం చెప్పబోయాడు బొ. మీ.

"ఆ విషయం నాకనవసరం- మీరు టిక్కెట్లు చూపించండి."

"మీ కళ్ళముందే జరిగింది కదండి. ఇంకా ఎక్కడనుంచి టిక్కెట్లు చూపించమన్నారు?"

"మీరు టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్నట్టు ఛార్జి చేయాల్సి వస్తుంది" నల్లకోటు జేబులోంచి పుస్తకం తీస్తూ అన్నాడు టి టి ఇ.

బొ మీ నిస్సహాయంగా నలువైపులా చూస్తున్నాడు.

జరిగిన విషయం యధార్థమని నేను టి టి.ఇ తో వాదించాను. తోటి ప్రయాణీకులు కూడా నా వాదనను బలపరచారు. టి.టి.ఇ. మెత్తబడిపోయి. విడిచిపెట్టాడు.

జరిగిన సంఘటన ఇంకోసారి చర్చావిషయమైంది. తర్వాత ఏదో పిచ్చాపాటి బాతాఖానీతో ప్రయాణం సాగింది.

సింహాచలం స్టేషను వచ్చింది బొ మీ. ఆసామి అతని బృందం దిగబోతున్నారు.

"టిక్కెట్లు పోవడం కారణంగా మీరు టి.టి ఇ తో రభసపడ్డారు" అన్నాను నేను.

"మరేం పరవాలేదులెండి. గాలిలో ఎగిరిపోయిన ఆ టిక్కెట్లు నిజమైనవి కావు.అవి దిరువు తూచుకున్న టిక్కెట్లు. కావాలని నేనే కిటికీలోంచి పారేశాను" ఘనకార్యం చేసినట్టు డాబుగా చెప్పి నడక సాగించాడు బొ మీ అతని బృందం నవ్వుతూ అతన్ని అనుసరించింది.

—రేగిడి నాగభూషణరావు

# In Loving Memory of

# 'SUDARKODI' PADMA RAMANATHAN



May 2, 1946
to
November 23, 1991

Dance teacher and Director of Padmalaya Dance Academy has passed away on November 23, 1991 at 8.30 a.m. while she was travelling with her troupe in a van to Toronto, Canada to perform "Vallithirumanam" at the request of the Hindu Temple Society Canada. Her van skidded , hit a tree and overturned. Padma took her last breath in that fatal accident. She is survived by her husband Mr. Ramanathan and daughter Raja Rajeswari.

Smt. Padma Ramanathan hailing from the Tanjore District, is internationally acclaimed as one fo th finest exponents of Bharatha Natyam. She has also mastered several other forms of Indian Dances and is well-versed in Nattuvangam and Choreography. She is particularly noted for the excellence of her Ballets. ఆవిడ, కూతురు రాజరాజేశ్వరితో కలిసి మన తె.క.స. 1989 ఉగాది కార్యక్రమములో పాల్గొన్నారు. తె.క.స. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నది.

## హరిప్రియ

సన తర్వాత అడిగాడతను. హరిప్రియ జవాబుకు అతని కళ్ళు వింతకాంతులతో వెలిగిపోయాయి. పట్టరాని సంతోషంతో ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. "హరీ! నేనే నమ్మా ఆ అదృష్టవంతుడ్ని" అంటూ. హరిప్రియ ఆనందంతో అతనికి పాదాభివందనం చేసింది. వాత్సల్యంతో తల నిమురుతూ. "చిన్నప్పుడు పరదాకి సాధన చేస్తున్నావనుకున్నాను గానీ. ఇంతగా ఆరాధిస్తావనుకోలేదమ్మా! నాజీవితం ధన్యమైంది. అన్నాడు. మాస్టార్ని మరునాడుభోజనానికి ఆహ్వానించి తనమనస్సును కలవరపెడుతున్న తన కథ అంతాచెప్పింది. ఆయన నిండుగా నవ్వి "పిచ్చిపిల్లా! ఇంత మాత్రానికే అంతబాధపడతావేం! కళాకారులకి ఎప్పుడూ వంటరి తనమనేదే ఉండదమ్మా! కళకు మించిన తోడు ఈలోకంలోనేలేదు. నువ్వురంజింపచేస్తున్న శ్రోతలంతా నీవాళ్ళు కాదా! మరింతగా నీ కళను ఆరాధించి హరిప్రియ అనే నీపేరును సార్థకంచేసుకో! మరొక్కమాట. నీ కళను మెచ్చి. నిన్ను అర్థం చేస్కొనే జీవిత భాగస్వామినికూడా నువ్వు పొందితే పొందవచ్చు." తన కళను గురించి మాస్టారు అలామాట్లాడేసరికి హరిప్రియ హృదయాకాశంలోని కలత లమేఘాలు చెదిరిపోయాయి.

పరిపూర్ణమైన మనస్సుతో "అంతా మీ ఆశీర్వాదం మాస్టారూ!" అంది.

## అసమర్థుని జీవయాత్ర - ముగింపు

మొహం దాచుకుని వెక్కివెక్కి ఏడ్వ సాగింది. ఆమె దుఃఖం చూసి విచలితుడయాడు గౌతమ్. దగ్గరికి లాక్కుంటూ. "ఛ. ఏమిటిది. పిచ్చిదాన్లా? ఊరుకో!" అన్నాడు లాలనగా.

"మీరు నామీద ఉంచిన నమ్మకం వమ్ము చేశాను. నన్ను క్షమించండి" వెక్కుతూ అంది రేణుక.

"నువ్వే నన్ను క్షమించాలి. కోరికలు నిగ్రహించుకోమని హితబోధలు చేయడమే తప్ప పెళ్ళయి ఇన్నాళ్ళయినా ఒక్క జాకెట్టుముక్క కొనిపెట్టలేదు నీ అంతట నువ్వే కొనుక్కుంటే ఇంత రభసచేశాను." ఆమె వెన్నునిమురుతూ లాలనగా అన్నాడు గౌతమ్. "లేదండీ. నేను తప్పుచేశాను. మన స్థితిగతు లెటువంటివో తెలిసికూడా ఇరుగమ్మ పొరుగమ్మలతో పోటీపడి ఖరీదయిన చీరకొని మిమ్మల్ని చిక్కుల్లోకి తోశాను...." "జరిగిందేదోజరిగిపోయింది. మరోసారి ఇలాంటి బాధ్యతా రహితమయిన పనిచేసినాకు కోపం తెప్పించకు" అవకాశం జారవిడుచుకోకుండా భార్యకు హితబోధ చేశాడు గౌతమ్.

ఆ రాత్రి అనురాగ వర్షంలో తడిసిపరవశించారు ఇద్దరూ.

తృప్తిగా భర్త గుండెలమీద తలపెట్టి పడుకున్న రేణుకకు ఈనాటి మాధుర్యానికి పరోక్షంగా తన మామగారే కారణం అనిపించి ఆయన పట్ల కృతజ్ఞతతో హృదయం నిండిపోగా. "మామయ్యకు థాంక్స్ చెప్పాలండీ!" అంది

ఆమె ముంగురులు సవరిస్తూ. "ఎందుకో?" అన్నాడు గౌతమ్.

"సాయంత్రం మామయ్య రాకుంటె కొండెక్కి కూర్చున్న మీరంత సులభంగా దిగి వచ్చేవారేనా? ఈ రాత్రి ఇంత మధురంగా గడిచేదేనా?"

"ఊరికే థాంక్స్ చెప్పడం కాదు. పండంటి మనవడినిచ్చి మరీ థాంక్స్ చెప్పాలి!" చిలిపిగా అన్నాడు గౌతమ్.

ఎర్రబడిన మొహం అతడి గుండెల్లో దాచేసుకుంటూ. "పొండి!" అంది గారాబంగా రేణుక. ఆమెను మరింతగా తనకేసి హత్తుకుని తృప్తిగా నిద్రకుపక్రమించాడు గౌతమ్.

(క. ఒప్పిలి అప్పన్.రాసిన ఒక తమిళ కథకు స్వేచ్ఛానుసరణ.)

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

- FASHION JEWELRY SETS

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# ఆరుద్ర – "సాహిత్యమె జీవితము – జీవితమె సాహిత్యము"

– పార్వతి, Passaic, NJ

'కవితకోసమే పుట్టాను

క్రాంతి కోసమే కలం పట్టాను'

అని ఆధునికాంధ్ర సాహిత్య సామ్రాజ్యంలో నిజాన్ని వెలికి తీయడం. 'ఇతిహాసపు చీకటికోణం అట్టడుగున పడి కాన్పించని...'చారిత్రిక సత్యాలను చాటి చెప్పడమే ఇతని పరిశోధనల లక్ష్యం. కవిత రాసినా, కథ చెప్పినా, నాటకం రచించినా, సమగ్రాంధ్ర–సాహిత్యమును మథించి, సారం మనకు అందించినా, ఆరుద్ర కలం సామాజిక స్పృహ అను జీవ లక్షణాన్ని అణువణువునా నింపుకొని ఆంధ్రసాహిత్య విశ్వరూపం సృష్టించింది.

చైతన్యంలో అతని చూపు, ప్రయోగంలో అతని అడుగు, ప్రతిఘటనలో అతని వాక్కు అంతర్లీనమయాయి.

కళ కళకోసమే అను నిర్వీర్యవాదానికి వ్యతిరేకంగా, కళ ప్రజ కోసం, అని పెట్టు–బడిదారుల దుర్విధానాలను, కవితల స్టెన్‌గన్‌లతో ఎదిరించి, పీడితులకు, బాధితులకు, వైకల్పిక మనస్కులకు సందేశాన్ని స్థిరంగా అందించిన ప్రయోగవాది ఆరుద్ర కవి.

## ఆదిపర్వము – కృత్యాద్యవస్థ

"ఆరో రుద్రుడు" అంటూ శ్రీశ్రీ చేత చమత్కరించబడిన ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకరశాస్త్రి. ఇంటిపేరు 'భాగవతుల' అని ఈనాడు ప్రసిద్ధిలో ఉన్నప్పటికీ, వీరి పూర్వీకులు 'ఆదిభట్ల' అను ఇంటిపేరు కలవారని తెలుస్తున్నది. ఈ మార్పులకు మూలపురుషుడు శ్రీ భాగవతుల సీతారామ భగవతి. వీరు గ్రామంలో భాగవత సుధను అందరికీ పంచుతూ భాగవతుల భగవతి అయ్యారు. వీరి ఆస్తిక ప్రభావం ఆరుద్రకు సంక్రమించలేదు కానీ, ఆ విజ్ఞాన సంస్కారాలు మాత్రం సంక్రమించినాయి. వీరి పూర్వీకులలో శ్రీ భాగవతుల కృష్ణదాసుగారు 'అచల' మత తత్వాన్ని గురించి రచించారు. ఈ 'అచల' మతం నిర్గుణ తత్వాన్ని ఆశ్రయించి ద్వైతాద్వైతాలను అంగీకరించదు. యోగకర్మల్ని నిరసించింది. ఆరుద్ర పూర్వీకులు కొందరు ఈ మతాన్ని ప్రచారం చేసారు. కానీ ఆరుద్ర ఇంకా కొంత స్థిరంగా,

'తలరాతా కర్మం కాదు

గుడిలోపల దేవుడు లేడు

సిలువతనికి చిహ్నంకాదు

నమాజు చెయ్యక్కర్లేదు

మంటలలో మనిషున్నాడు'

అని నాస్తికులుగా సగటు మానవుని గురించి ఆంధోళన చెందుతున్నారు. క్రీ.శ. 1925 ఆగష్టు 31 విశాఖపట్టణం ఒడిలో జన్మించిన ఆరుద్ర తల్లిదండ్రులు శ్రీమతి వెంకటజోగమ్మ, శ్రీ నరసింగరావు. చదవటం, రాయడం వచ్చినప్పటినుండి ఆరుద్రకు పుస్తకాలు చదవడం అలవాటుగా మారింది. శివరామయ్య బడిలో చదువుతున్న రోజుల్లో హైస్కూలు మాగజైన్ కి,

'తల్లి దండ్రులు వెళ్ళిపోతూ

తనకు ఇచ్చిన యావదాస్తి

చిట్టి కోసం, పొట్ట కోసం

చిల్లి చెంబొకటె'

అని 'చిట్టి తమ్ముడు' గేయం రాశారు. అంత చిన్న వయసులోనే ఇంత సామాజిక స్పృహతో రాయడం చూస్తే ఆరుద్రలో కవిత్వం instinct గా వచ్చిందే కాని ప్రయత్నపూర్వకంగా వచ్చినది కాదు అని తెలుస్తున్నది.

ఆ వయసులో కవితలు రాయడం మాత్రమే కాకుండ, 'ఆకాశంలో కంసుడు ఎగరేసిన యోగమాయ', 'అశోకవనంలో సీత' మొదలగు నాటకాల్లో ఆడవేషాలు వేసి అందర్ని మెప్పించారు కూడా.

స్కూలు లో పాఠ్యాంశంగా లేని తెలుగును ఆరుద్ర రీడింగ్ రూమ్‌లో చదువు–కున్నారు. తండ్రి నరసింగరావుగారి సాహిత్యాభిలాష, అబ్బూరి రామకృష్ణారావుగారు, పింగళి లక్ష్మీకాంతంగారు వీరుంటున్న వీధిలోనే ఉండడం, వీరి కుటుంబ స్నేహితులు కూడ అవడం, ఆరుద్ర సాహిత్య పఠనానికి దోహదం చేసాయి.

హిందూ రీడింగ్ రూమ్‌లో ఉన్న గ్రంథాలన్నీ శ్రీశ్రీ పర్యవేక్షణలో చదువుతూ (బంధుత్వదృష్ట్యా శ్రీశ్రీ గారికి ఆరుద్ర మేనల్లుడు) ఆయన, అబ్బూరి ఇచ్చిన గ్రంథాలను ఇచ్చినట్లు చదివేవారు. అందుకే ఆరుద్ర 'శ్రీశ్రీ కన్నా నాకు అప్తులు ఎవరూ లేరు. నన్ను సాహిత్యంలో కన్నాడు .... పెంచేడు' అని అన్నారు. బంధుత్వం కంటే శ్రీశ్రీ, ఆరుద్రల మధ్య స్నేహం, ఆత్మీయత అనేవి గాఢానుబంధాలు. 1942 వరకు ఆరుద్ర పై, అతను రచించిన రచనలపై శ్రీశ్రీ ప్రభావం గాఢంగా ఉండేది. ఆ తరువాత శ్రీ నారాయణబాబు, శ్రీ పఠాభిల ప్రభావానికి లోనయినా, సహజంగా, ప్రతిభ, వ్యుత్పత్తి, సాధన ఉన్న కవి కాబట్టి, సొంతబాణీలో, కొత్త ప్రయోగాలతో, అనంతమైన సాహిత్యరూపాన్ని సృష్టించారు.

పై చదువులకు మహారాజా వారి కళాశాలలో చేరినపుడు, శ్రీ రోణంకి అప్పల–స్వామి సాన్నిధ్యం లో టి.యస్. ఇలియట్, ఎజ్రాపౌండ్, ఇంకా ఇతర ఇంగ్లీషు కవుల గురించి, ఫ్రెంచి కవిత్వంలో వచ్చిన అధునాతన రీతుల గురించి చక్కగా అవగతం చేసుకున్నారు. శ్రీ పానుగంటి వారు "పరభాషాజ్ఞానం మాతృభాషాభివృద్ధి కొరకే!" అని స్థిరంగా చెప్పారు. దీనిని సమర్థవంతంగా తన సాహిత్య జీవితంలో ఆరుద్ర నిర్వహించారు. సాహిత్యంలో ఆరుద్రను సానబట్టి వజ్రంగా మలిచారు శ్రీ రోణంకి. ఆరుద్ర బంగారుపళ్ళెం అయితే గోడ చేర్పు శ్రీ రోణంకి అప్పలస్వామి. ఆరుద్రలోని ఆ కృతజ్ఞతే 'త్వమేవాహమ్' కావ్యం శ్రీ రోణంకి గారికి అంకితం ఇవ్వడానికి కారణం.

కాంగ్రెస్ ఒడిలో పెరిగి, కాంగ్రెస్ జెండా పట్టుకొని తిరిగి, క్విట్ ఇండియా ఉద్యమ ప్రభావంతో, కాలేజి చదువుకి స్వస్తి చెప్పిన ఆరుద్ర శ్రీ చాగంటి సోము–యాజి అడుగుజాడల్లో కమ్యూనిస్టుగా మారారు. కమ్యూనిస్టు కార్యాలయంలోని అనేక పుస్తకాలు, గతి తార్కిక భౌతికవాదం, చారిత్రక భౌతికవాదము, మొదలగు వాటిని గురించి అధ్యయనం చేసారు. ఈ సమయంలో అతని కవితా విహంగం,

'నీలాల నింగిలో, ఎర్ర జెండాతోడ

విశ్వవీణారవపు, విజయగానమ్ముతో

కొత్త మార్గాలలో', విహరించింది.

'ఒక్క ధనికుడు ఎపుడు, పెక్కు లక్షలు వెనకెయ్యలేడు
కోటి మంది నోట్లో దుమ్ముకొడితేనే తప్ప
కోటీశ్వరునిగా అవతరించలేడు'

అను విషయం గమనించారు.

'నిరుపేదలకు నిజం తెలియనంతకాలం
కలవాళ్ళు పంపిణీ చేస్తారు దారిద్ర్యం
తిరగబడ్డ బలిపశువే విరమించని బెబ్బులి'

వర్గ సంఘర్షణను వాడిగ వేడిగ తెలియజేసారు. ఆరుద్రలో విప్లవకవిత విజృంభించడానికి చా.సో, శ్రీశ్రీ కారణమయారు..... (ఇంకావుంది)

పై వ్యాఖ్యానాన్ని శ్రీమతి పార్వతిగారు, సెప్టెంబరు 1, 1991 న్యూజెర్సీలో, తె.క.స తరఫున జరిగిన శ్రీ ఆరుద్ర గారి 66 వ జన్మదినోత్సవ సందర్భంగా రచించి చదివారు. రాబోవు సంచికలలో పూర్తిగా ప్రచురిస్తాము.

# "ఫైన్ నియర్ డైనింగ్ టేబిల్"

–ప్రియ నోరి, స్కార్స్‌డేల్, న్యూయార్క్

అమ్మమ్మ అనే మాట ఎంత తియ్యగా ఉంటుందో నేను చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను. నాకు మా మమ్మీ ఎంత యిష్టమో మమ్మీకి వాళ్ళ మమ్మీ అన్నా అంత యిష్టమేగదా! mom's mom = అమ్మమ్మ అని ఇదివరకు నాకు clear గా తెలియదు.

నేను చాలా చిన్న బేబీగా ఉన్నప్పుడు నన్ను అమ్మమ్మే పెంచిందట. అమ్మ ఉద్యోగానికి వెడితే అమ్మమ్మ పాడే పాటలు వింటూ ఒళ్ళో హాయిగా నిద్రపోయే–దాన్నట. అప్పుడు నేను చిన్న బేబీనవటంచేత నాకు గుర్తులేదు. కొద్దిగా మాటలు వస్తున్నప్పుడు నాకు రైమ్స్ నేర్పించేదట. అమ్మమ్మ వాళ్ళ ఊరు వెళ్ళిపోయేసరికి నాకు గట్టిగా రెండు పుట్టిన రోజులైనా అవలేదు. అందుకని అదీ నాకంతగా గుర్తులేదు.

నాకు గుర్తున్న విషయాలు కొన్ని ఇప్పటికీ మర్చిపోలేను. ఓసారి అందరం ఎక్కడికో వెడుతున్నాం. చాలా దూరప్రయాణం వల్ల మాకు బోర్ పుట్టి అన్నయ్య, నేను కొంచం అల్లరి మొదలుపెట్టేం. అమ్మకి విసుగు పుట్టి – "స్వాధ్యాయ camp లో ఇచ్చిన హోంవర్కు చదువుకోకూడదా! అల్లరి చెయ్యొద్దు. చాలా దూరం వెళ్ళాలి." అని కోప్పడింది. మమ్మీ మాటలు తాను సెకండు చేస్తున్నట్లు డాడీ తన ముందరున్న అద్దాన్ని తిప్పి– దాంట్లోంచి నన్ను చూస్తున్నారు. నేను చదవడానికి పుస్తకం తెరిచి ఇంగ్లీషు వెర్షన్‌లో యిచ్చిన సంస్కృతశ్లోకాలను చదవటం మొదలెట్టేను – ఇంగ్లీషు ఏక్సెంట్‌తో. సంస్కృతం బాగా తెలిసిన అమ్మమ్మకి వినడానికి ఇంపుగాలేదు గాబోలు – "అలాకాదు తల్లీ – నేను పదిసార్లు చెప్పిస్తాను. నా వెనకాలే నువ్వు అను. సంస్కృత శ్లోకాలు స్వంతంగా చదువుకునేకంటే – నోటితో వల్లె వేస్తే తొందరగా వస్తాయి " – అని అమ్మమ్మ చెప్పి – నాతో పదిసార్లు చెప్పించింది. అంతే శ్లోకం వచ్చేసింది. అల్లాగా ఒక్క అరగంటలో నాలుగు శ్లోకాలు నేర్పించింది అమ్మమ్మ.

వేసవికి ముందరే విత్తనాలు ఇంట్లో పెట్టి – మొక్కలు మొలిపించి, కొంత పెద్దవయ్యాక – వేసవిరాగానే బయట పాతేది. అమ్మమ్మ పెంచిన తోటనిండా రంగురంగుల పూలు. ఎంతో బాగుండేది చూడ్డానికి. చుట్టు ప్రక్కల చాలామంది యిళ్ళకంటే మా యింటి తోట అమ్మమ్మ వచ్చిన సంవత్సరం బాగుండేది. నేను అమ్మమ్మ ఎన్నో ఫోటోలు తీసుకునేవాళ్ళం.

ఇలాంటి గమ్మత్తులు అమ్మమ్మ దగ్గర చాలా ఉండేవి. కుట్లు, అల్లికలు, ముగ్గులు అన్నీ నేర్చుకోవాలని ఉండేది నాకు. ఎల్లాగో అల్లాగ మఫ్లర్ వెయ్యడం నేర్చుకున్నాను. నేను స్కూలు నుంచి రాగానే నాకు ఏది కావాలంటే అది చేసి పెట్టేది.

ఒకసారి అమ్మమ్మ దగ్గర పడుకుని "అమ్మమ్మా, కథలు చెప్పవా" అని అన్నాను. "ఓకే, కానీ ఒక్క షరతు. ఏమిటంటే – ప్రతి కథ చివర నేనొక్క ప్రశ్న వేస్తాను. నువ్వు దాన్ని చెప్పాలి" అంది. ఈసారి ఓకే అనడం నావంతు అయింది.

"కాపువాడు – ఇనుప గొడ్డలి" కథ చెప్పింది. విన్నాను. కాపువానిలో ఉన్న మంచి లక్షణం ఏమిటి అంది – honesty అన్నాను. కళ్ళు కొంచెం పెద్దవి చేసి కనీకనపడని చిన్న చిరునవ్వు పెదాల మీద కనబరచి మమ్మీకేసి చూసింది.

"కాపువాడు – బాతు – బంగారు గుడ్డు" కథ చెప్పింది. మళ్ళీ అలాగే ప్రశ్న వేసింది. greed అన్నాను. శభాష్ అంది. ఆ పదానికి అర్థం తెలియలేదు.

"తాబేలు – కుందేలు" పరుగు పందెం కథ చెప్పింది. మళ్ళీ ప్రశ్నను ఎదు–ర్కోవలసి వచ్చింది.hasty అన్నానే కానీ సరిగ్గా చెప్పలేకపోయాను. haste is a waste కుందేలుకి – slow and study wins the race తాబేలుకి – అని చెప్పింది. అంతటితో అయిపోలేదు అమ్మమ్మ వ్యాఖ్యానం. జీవితంలో తొందరపడకూడదని – నిదానంగా అన్నీ చేసుకోవాలనీ – స్వంతంగా పుస్తకాలు, బట్టలు సర్దుకోవాలనీ నిదానంగా చెప్పేది. చేసేది. చేయించేది. నేను లెక్కలు, భిన్నాలు చేస్తుంటే లైన్ మీద నీట్‌గా ఎట్లా వెయ్యాలో చక్కగా నేర్పించేది. Oh!God!! ఒక పేపరు మీద 12 లెక్కలు చెయ్యగలిగాను. లెక్కలు చిన్నవే అనుకోండి.

అమ్మమ్మ ఎప్పుడొచ్చినా – మంచి స్వీట్లు, మంచి మంచి ఊరగాయలు, పట్టు–లంగా, జడకుప్పెలు, బంగారుగాజులు తెచ్చిపెడుతుంది. తెల్లారగట్ల లేచి ఎన్నో పద్యాలు, శ్లోకాలు, దేముడి మీద మేలుకొలుపులు పాడుతుంది. వాటిని వినడానికి నాకు బాగుంటాయి. అందుకనే అమ్మమ్మ వస్తుందంటే నాకు వసంతాగమనం లాగా వుంటుంది. అమ్మమ్మ మాట చద్దెన్నంమూటే (ఆంధ్రా స్టేట్‌లో తింటారుట చద్దెన్నం).

అమ్మమ్మంటే ఒక విధంగా భయం కూడా ... ఒకసారి ప్రసాద్ అంకుల్ కొడుకు మా ఇంట్లో రెండురోజులు ఉండడానికి వచ్చేడు. నాలాగే వాడు 5వ క్లాసులో ఉన్నాడు. డైనింగు టేబిల్ దగ్గర ఇంగ్లీషు మాట్లాడితే 5 డాలర్లు ఫైన్ అంది అమ్మమ్మ. దాంతో ప్రవీణ్, నేనూ హడిలిపోయి, వచ్చినట్లు తెలుగు మాట్లా–డడానికి ప్రయత్నించేవాళ్ళం. లేకపోతే మా పాకెట్‌మనీ ఖాళీ అయిపోతుందని భయం. కొద్దిరోజుల్లోనే నేను నాకు కావలసిన మేర తెలుగులో మాట్లాడగలిగేదాన్ని. ఇప్పుడు నాకు రెండోభాష వచ్చిన ఘనత అమ్మమ్మదే.

అమ్మమ్మ అమ్మకేసి చూసి నవ్వుతూ – "అది నా మనుమరాలే" అందే. అమ్మ అమ్మమ్మకేసి చూసి "అది నా కూతురు" అంది. వాళ్ళిద్దరూ అలా వాదించుకుంటున్నది ఎందుకో తెలియక ఇద్దరి కేసి చెరోసారి చూస్తూ ఉండిపోవటం నా వంతు అయింది.

## మీమాంస

### నాడు

చిరునవ్వు సిరినవ్వయే
వేళ
ముత్యాల్లా మెరిసాయి –
దానిమ్మ గింజల వరుసలో
అపురూపంగా వెలిగిన పై పళ్ళు

అంతేనా –
మెరిసే కళ్ళు
పువ్వులా విరిసిన వళ్ళు
ఏకాంత సౌరభం
కదిలే స్వర్గం.

### నేడు

ఎప్పుడు నోరు తెరుస్తుందోననే
చెరుక
మొహం చూడాలనే భయం
పొరపాటున చూస్తే
కొనదేలిన డ్రాక్యులా కోరలు

అంతేనా –
నిందించే కళ్ళు
రోగిష్టి వళ్ళు
సన్యసించాలనిపించే
సమస్యల తోరణం.

–హర్ష
శ్రీహరికోట – ఆం.ప్ర


## సమగ్ర ఆంధ్ర సాహిత్యము

చాళుక్య యుగము నుండి
ఆధునిక యుగము దాకా
14 సంపుటములలో వివరముగా
విశదీకరించబడ్డది. అత్యంత
శ్రమ తీసుకొని శ్రీ ఆరుద్ర
గారు రూపొందించబడినది.
ప్రతి తెలుగు వారింట్లో
ఉండదగినది.
ప్రతులకు:
త్రివేణి గురికార్

**14 Hidden Glen Dr.**
**Parsippany, NJ 07054**
**(201) 335-0118**
(Only a few deluxe editions are printed. Please reserve your copy)

**Ramakrishna Chalikonda** hails from Kakinada - came to Polytechnic Institute of Brooklyn in 1967. He started his career in Bell System in 1969 first in MD and then since 1979 in NJ as MTS at Bellcore. He, along with his wife Vijaya, children Uma and Sricharan, participate actively in several community activities. He started Telugu School and Library in MD and ran it for 7 yrs. He also taught in Telugu School in NJ for 2 yrs. He was: 1979 - Secy. of TLCA, 1983-85 - Treas. of TANA Cultural Comm. 1987-89 - Pres. of TFAS, 1990 -,in-Charge, Cultural Activities of Hindu Temple Soc. of NJ. He is one of the organizers of the successful tours of Dr. Vempati Chinna Sathyam and others. He is the Joint- Chairperson of Cultural Committe of the World Telugu Convention, 1993.



**Venkaiah Dama** hails from Kandukur Tk. in Prakasam Dt. Studied in Loyola Coll. and Coll. of Engg. Guindy, Madras while being a boarder at Sri Ramakrishna Mission Students' Home, Mylapore. He is married to Raja Rajeswari and have three children, Krishna, Leela and Kesav. After working for 12 yrs. as an Engr. for the City of New York, he started his own Financial Consultancy in 1981. He has been working consistently with the Hindu Temple Soc. TLCA, Bharathi Soc. TANA and TFAS. Founded and ran Telugu School in NY for 3 yrs. He was the Pres. of Heart and Hand for Handicapped for several years. He sincerely believes and speaks that all have to give a portion of time and/or money to the community.



**Rama K. Jonnada,** hails from Vijayawada and came to the US in 1963 and has lived in NJ since 1972. He received Ph.D. in EE from the University of Penn. in 1969. He joined Bell Labs. in 1972 and is currently Exec. Dir. of Customer Services System Development Org. at Bellcore in Piscataway. He, along with his wife Savithri and children, Siva, Madhu and Padma, is very active in community affairs of Telugus in the Tri-State area for the past 20 years. They organized a number of classical music concerts. He was the Founder-President of TFAS, 1983-87 and was instrumental in starting several programs. He is the member of steering comm. and Chairperson of Youth Affairs in World Telugu Convention, 1993.




## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (in US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया (भारत सरकार का उपक्रम) **Bank of India** (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
NEW YORK BRANCH: 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
SAN FRANCISCO AGENCY: 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
WEST INDIES BRANCH: P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: 1-800-232-2828

FROM THE PRESIDENT......

Dear Member/Guest:

I want to take this opportunity to thank all those who helped us to make our Deepavali program a success. Let me review the highlights for those who could not come to the program. We started the program with the Telugu exhibit which was setup by 5:00 PM. The exhibit had thirty five 2 ft x 4 ft panels with information/ photos/ pictures covering various topics... history of Telugus, Andhra Pradesh map with information on the 23 districts, famous Telugu people, Telugu poets and some of their poetry, a special exhibit on Arudra's work which was shown at the Sept. 1 meeting with Sri Arudra, tourist attractions in Andhra Pradesh, and selected photographs of previous TFAS programs. Most members and guests who came to the program looked through the exhibit with interest. As typical Indians they did not say much about it which means it must have been great in their opinion (they might have said it was good, if it was fantastic!) Thanks to Indira Kolli and Bharati Bhavaraju for giving the final touches to the exhibit which was done mostly for TANA meeting in Atlanta in July 1991. Also, thanks to Krishna Samala and his friends Ashish and Daniel who came by 4 PM to set up the exhibit and also provide other help. Krishna is an original Telugu settled in Malaysia and now studying in US. He brought his two friends (one Gujarati and the other real Malaysian) to help us and stayed until the end loading the cars. We need more of such devoted, young people at our programs to ease the burden on a few volunteers all the time.
The dinner was delayed due to a couple of critical items coming late. The dinner included beans koora, califlower/peas/potato koora, Dosakaya pappu, spinach pachhadi, magaya pachhadi, charu, pesarapappu bondalu, rice sticks pulihora, perugu, potato chips, and the dessert boondi laddu.We are grateful to the following for preparing the food:

Nirmala Akkapeddi
Vijayalakshmi Balu
Bharati Bhavaraju
Rajeswari Boddapati
Veena Bodhireddy
Subbalakshmi Chamarti
Vijaya Chalikonda
Sudha Devulapalli
Savitri Jonnada
Mahalakshmi Kalasapudi
Vasundhara Kalasapudi
Lakshmi Kalluri
Indira Kolli
Leila Krishna
Chandrika Kumar
Madhubala Kunduri
Padma Machineni
Bala Madduri
Ananthalakshmi Meka
Ramani Munagala
Parimala Nachiraju
Kanti Ponamgi
Prabha Raghunath
Jyothi Rao
Y. Ramana Rao
Padma Rayasam
Vijayalakshmi Saladi
Uma Sharma
Padmaja Vakkalagadda
Madhavi Vemuri

As we said before, the efforts of these women (and also of their husbands or children who ever helped them anonymously at home) to provide home-cooked dinner at a reasonable cost has been a critical element of our success. We hope the tradition will continue even though there is a minority who feel that we should cater the food.

The business meeting started late due to late dinner (some people came late also) with my welcome and recognition of those attending TFAS program for the first time and also of those who are visiting from India. Then I quickly reviewed the activities of TFAS during our term of 1990 and 1991:

1990...............

| | |
|---|---|
| Jan 20 | Election of officers and chairpersons |
| Mar 10 | Trimurthy day with TCC |
| Mar 24 | Mandolin Srinivas concert |
| Mar 31 | Ugadi program |
| Jun 1 | Prabha Ramesh dance (net proceeds sent to help Andhra Pradesh flood victims) |
| Jun 30 | "KV Rao-Jyothi Rao" award to Bezawada Gopala Reddy |
| Jul 29 | Picnic joint with TLCA; Radha Venkatachalam concert in coop. with CMANA |
| Aug 26 | Vinayaka Pooja, Ananda Bazaar, entertainment |
| Oct 20 | Deepavali/ entertainment by Gollapudi Maruthi Rao & party |
| Nov 25 | Entertainment by Gollapudi Maruthi Rao & party in NYC |

1991...............

| | |
|---|---|
| Feb 23 | Trimurthy day with TCC |
| Mar 23 | Ugadi program |
| Apr 27 | Whistle concert by Sivaprasad; Andhra Natyam by Kala Krishna |
| Jun 16 | Final program of Sivaprasad and Kala Krishna after the US tour |
| Jul 5-6 | TFAS exhibit and drama at TANA conference in Atlanta |
| Sep 1 | Meeting with Arudra, exhibit |
| Sep 8 | Vedavati Prabhakar's concert |
| Sep 21 | G.V. Prabhakar's concert |
| Sep 29 | Kanyakumari's violin solo jointly with CMANA |
| Nov 9 | Deepavali |

In addition, we followed the tradition of cooperating with TCC in celebrating Sankranti and Vijaya Dasami each year.

QUESTIONNAIRE

After introducing the trustees, I reviewed the responses we received to a TFAS questionnaire. Sixteen members responded and

here is what they said:

On food - most approved the current tradition of home-cooked dinner keeping the cost low. Two suggested catering even if it costs higher. One suggested catered dinner with advance tickets and a free cultural program (the school rental and flyer costs were around $1300 for Deepavali; to have a free cultural program, the dinner guests would have to pickup these costs which would be too much for dinner.)

On cultural program - again, most approved. One wanted more professional programs and less children's programs (our experience shows that we need a balance. We usually have some children's events at Ugadi and Deepavali functions and professional programs when opportunities come.)

On Telugu Jyothi - based on the small sample, half the readers read it completely; most of the remaining skim through; some don't open.

Some general comments - need more activities for youth (teach Telugu, give scholarships); set up host families for single students from Andhra Pradesh; organize fund rising dinners, trips and cruises; provide feed back from those who returned to India after living here (our readers can help us in identifying such people and asking them to send an article on their experiences to Telugu Jyothi.)

TFAS RECOGNITIONS

TFAS trustees recognized three members each with a plaque for outstanding service to the association: Ramakrishna Chalikonda, second president of TFAS, for his advice and help all the time in our activities. Dama Venkaiah, a life member, for his general advice, for helping with nominations every year, and for community service. Ramakrishna Jonnada, the first president, for his leadership for four years to make TFAS grow and achieve an enviable reputation. The achievements of these members are well-known to our members. It is also important for us to note that there are many other members and their families and friends who contributed in many ways to the progress of TFAS, and we thank them.

CULTURAL PROGRAM

I introduced Parvati Ponnaluri as the MC who took over the rest of the program. The cultural program started with Tillana by Harini Kumar and Nina Sivadasan (unfortunately two other dance items and the children's play announced in the preliminary program were cancelled, so we didn't have enough children's events this time.) The next was the play "Noukaru Patlu" with our first time actors Andra Bhaskara Rao, Nishtala Durgaprasad, and Mallela Ramana Murthy. Then we had two singers who sang without any accompanying instruments: Prema Harkara and Srinivas Gollapudi. Then we had the drama "Pelli Roju" by Madduri Bala, Vemuri Madhavi, Yarraguntla Raghunatha Rao, Murukutla Rajagopal, and Kalidindi Sanyasi Raju; direction: Appajosyula Sathyanarayana; Music: Krishnaveni Sastry, Ramarao Pemmaraju; Production help: Seshagiri Rao Vemuri, Prasad Avatapalli. The drama had some mature language which some members thought to be inappropriate for the occasion. We understand the concern and we would request our drama group to be sensitive to such concerns in the future.

Mementoes were distributed by Chainulu Upadhyayula to the participants of the cultural program. Parvati ,with her enviable Telugu literature background, spoke pleasant Telugu in conducting the program and presenting the artists. We thank her for her efforts and hope to work with her in other TFAS activities.

Murty Bhavaraju
President, TFAS




23




correspondence from employed boys, MS or equivalent for her 21 yr, 5'2" Arya Vysya sister, 2nd yr Law Student in India.
Pl. Call (919) 469-4175.

******************************

Matrimonial enquiries & Info. TFAS-MS, 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address, please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

******************************

For Members of TFAS of good standing, the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number of batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5/per insert.

******************************

**Coding:1st ltr. M or F. Next two digits: Year, Next two**





# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE:** This is not a Universal life product—we *do not* recommend Universal







సత్యనారాయణపురం రైలుగేటు దగ్గర పైపైంది రామ్‌మోహన్ బస్ సర్వీసు వారి మూడవ నెంబరు బస్సు.

“అదిగో వస్తోంది” అన్నాయి దానికోసం కాచుక్కూర్చున్న కార్తీలు-కార్తీం రాయాకు ఆడ గొంతుకలు, మగ గొంతుకలు.

పొగ రెక్కిన ఆంబోతు తలవంచి, కొమ్ములు గురిపెట్టి పరిగెట్టుకొచ్చినట్టు దడదడ మంటూ దుడుగ్గా దూకుడుగా వచ్చేసింది మూడో నెంబరు బస్సు. వందుమొగదాకా శరీరాన్ని చేరవేసిన షావుకారు ఇక లాభం లేదని దున్నపోతు తరుము కొచ్చినట్టు పరిగెట్టుకొచ్చి బస్సు మీద పడి ఆగారు. బస్సు వందులోంచి మళ్ళీ గేటు ముందంగా తిరుగుతోంది. ఆలస్యం చేస్తే లాభం లేదు- సీటు దొరకదు. పదిహేను అరంగుళాల హీలు కింద యూపరి అరంగుళాలకు పెరిగిన పదుంపు (పదుమా లేక లొట్టా?) అరగంటపాటు బస్సులో మొయ్యలేపు పాపం కాళ్ళు! కూర్చోడం విధి. ధర్మం. అందుగ్గాను ప్రాణాలకు తెగించక తప్పదు. బస్సు తిరుగుతున్నా లెక్కచెయ్యకుండా కర్చీ పట్టుకువెళ్ళాలని యుద్ధాన కురుక్షేత్రంలో పట్టుపరేకమైనా పేటత్వం వదలని కర్ణుడిలా కర్చీ వదలక వేళ్లాడారు షావుకారు గారు. వారి తెల్లని లాల్చీ తడిసి వల్లవైంది. మడుటు నామాలు చెరిగాయి. కాని పట్టుదల వదలని విక్రమార్కునిలా వారి చేతి పట్టు వదలలేదు.

“గల్లకయ్యా” అని చెప్పదామంటే ఆయాసంలో నోరు పెగలలేదు. షావుకార్ని ఎక్కకుండా మాదాంవ్య ఆత్రుతయంతో దిందిలా లోపలికి దూకేసిన వేరు జవాన్ని గమనించలేదు క్లీనర్, అని అన్నే, అన్న దానవురిలో ఆయన వారు.

కిళ్లీ షాపు ముందు బస్ ఆగేసరికి మగాళ్ల సీట్లు నిండిపోయాయి. కాసేపు ఆయాసం తీర్చుకుని లోపలికి ఎక్కారు షావుకారుగారు.

“జరగండి బాబూ, కాస్త కూర్చోనివ్వండి” అంటూ లేపారు వారు,

అని విసిరారు షేరాకరు.

“ఉన్న, కాస్త జరగండి” అన్నారు కొత్తగా ఒకరొచ్చి.

“కోటదండి” అన్నారు షావుకారు గారు.

“ఏంచుండుకు స్వామీ!” అన్నారు మరొకాయన.

“కాస్త జరుగుదురూ, మార్కెట్ దాకా పోవాలి” మొహమాటపెట్టారు వారు.

“మేం పోయేది మాత్రం గేటు దగ్గరికేనండి” అంటూ కాస్త జరిగారాయన. మిగిలిన పని వారు కూర్చుని పూర్తిచేశారు.

మొదట కూర్చున్నది పదిమంది. పెద్దుదిగా పదిహేను మందయ్యారు. ఇరవై అయ్యే వరకూ సాగింది ఈ క్రమం. అపైన ఇరవై ఒకటవ వారు అలాగే మొహమాటపెడదామని చూశారు. కుదరలేదు. తొడలు కలిపి కుట్టేసినట్టు కూర్చున్నారు పాపం! కొత్తగా ఎక్కిన వారు డ్రైవరు కాబిన్ దాకా ఉన్న స్త్రీల బెర్తుమీద కూలబడ్డారు. వారిని చూసి మరో నలుగురు ధైర్యం చేశారు. కాబిన్ ముందు తలుపు మొగకు కూర్చున్న సీరులో ఓ గెడ్డం దారి, ఒక మీసం దారి, ఒక పొడుగు ముక్కాయన, ఒక గుంట కళ్లాయన, ఓ వాజాకు కుర్రాడు ఉన్నారు. ఇక అటువంటి ఇటు ముగ్గురే ముగ్గురు స్త్రీలు ఎక్కారు. ఓ గంగాధరావి పమాని మగవాళ్ల మండి ఓ గజం దూరం వదిలి కూలబడింది. ఆవిడ పక్కన ఓ పంకజాక్షి! నక్కని విగ్రహం. నామసభాయు. ఆ మాత్రం పొడుగు. ఈ మాత్రం ఒడ్డు. మృదువైన మొహం. మేఘంలేని ఆకాశంలో మెరిసే మరుకైన రెండు నక్షత్రాల్లాంటి నయనాలు.

# కథేమైంది?

సీయస్సీ. మురళి

CLAREMONT, CA.




జుట్టు నాజూగ్గా, వరుసగా దువ్వి జడవేసింది. సముద్రంమీద అలలాడినట్లు ముంగురులు నొక్కులు ముద్రలేస్తున్నాయి నుదురుమీద. చూడాల్సిన అందం. అందానికి జడకుట్టి పూలెట్టినట్టున్న అందం.

పంకజాక్షిగారి ప్రక్కన మరో ఆవిడ కూర్చుని ఉంది. గేటుదాపుని ఉండే సీటున ఓ రెండు పుంజీల మంది ఇమిడారు. వరండాలో మరో ఇరవై మంది పైగా నిలబడి వేలాడుతున్నారు. గోడలు పట్టుకుని, చూరుతీగ పట్టుకుని. ముప్పయిమంది ఎక్కాల్సిన దాంట్లో తేలిగ్గా అరవైమందున్నారు.

“రైట్” అంటూ అరిచాడు గేటు పక్కనున్న ఆసామి.

ఆబోతు ఓ తుమ్ము తుమ్మి, ఓ మారు ఆవలించి కాళ్ళు సవరించింది. ఇంతలో ‘ఆగునాయనా’ అంటూ ఓ ముసిలాయన, ఆ ముసలాయనతో ఓ పడుచు పిల్లా ఎక్కారు. బామ్మగారు కాస్త జరిగింది. ఆవిడకీ, పంకజాక్షిగారి మధ్యన చేరింది ఈ కేశవర్ధని. ఈ అమ్మాయికి రెండు బారల జడ. అమ్మాయి ఒక బార కూడా లేదు. (అతిశయోక్తి క్షమార్హం!).

అమ్మాయికి మాట తొందర ఎక్కువ. తల ఎక్కువగా తిప్పుతూ మాట్లాడుతోంది. ఇది క్రమంగా అర్థమైంది.

ఆంబోతు మళ్ళీ ప్రారంభించింది పరుగు. గేటుదాకా పరుగెత్తి వచ్చి ఆగాక, అక్కడ మరో పుంజీ మంది సవారీ సీద ఎక్కారు.

బామ్మగారు మరికొంచెం జరిగింది. కొత్తగా ఎక్కిన ఒక కోమలి సర్దుకుంది.

అటు కుర్రాడు లేచాడు. ముసిలాయన చివర కొచ్చారు మరో ఆవిడకు చోటు కావలసి వచ్చింది.

ప్రక్కన కుర్రాడున్నంత వరకూ బామ్మగారు జరిగింది. కాని ఇప్పుడు తాతగారొకరు ప్రక్క కొచ్చి మిగిలారు.

“నేను జరగను” అంది బామ్మగారు.

“నేను లేవను” అన్నారు తాతగారు కొంటెగా!

బామ్మగారు తాతగారికి సమీపంగా జరగలేదు. కొత్తగా వచ్చిన కుసుమాంగి ఆ మధ్యలో కూర్చుంది తాతగారే కదాని మధ్యలో అర్ధంగుళం రక్షణ స్థలం వదిలి.

చేపకనుల పంకజాక్షి గారు కొత్తగా వచ్చిన ‘జ్యోతి’ తీసి చదువుదామని ప్రయత్నిస్తోంది.

పంకజాక్షిగారు చదువుతున్న కథ ఏమిటని చెప్పదగండి! ఆ ‘జ్యోతి’ ఈ నెందే! అందులో నా కథా ఉంది మరి! అదే ఆవిడ చదువుతోంది.

ఆవిడ ముఖ కవళికలు చదువుతున్నాను నేను. నేనే కాదు చాలామంది చదువుతున్నారు. కొందరు కళ్ళద్దాల్లోంచి, మరికొందరు మధ్యలో నిలబడ్డ జనం వదిలిన సందుల్లోంచి.

ఆవిడ మాత్రం కథలో మునగాలని కోర్తున్నట్టుంది.

కథెంత వరకు వచ్చింది?

• • •

“రాజా! ఇంత తొందర్లోనే మీరిలా మారిపోతారనుకోలేదు”

“నేనేం మారలేదు వనీ! నువ్వంటే నాలో ప్రేమ నిశ్చలంగానే ఉంది, కానీ కంటి ముందు కనపడే నిజాన్ని కాదని ఎలా అనుకుంటావ్? మన వివాహం కోసం నే చేసిన త్యాగం అంతా ఇలా ఉప్పునీట్లో పోసిన గంగాజలంలా అయిపోతుందని నేనెన్నడూ ఊహించలేకపోయాను. నీ మీద ప్రేమ ఆ సంగతి మర్చిపోమంటోంది. మనిషిగా నా భార్యలో నేను కోరే పవిత్రత నీలో కరువైందని అనిపిస్తుంటే ఎలా మర్చిపోను?” అన్నాడు రాజా.

“ఏమిటి రాజా! ఏమిటా అపవిత్రత? కొత్తగా నీకు ఏం తెలిసింది! నేను వివాహితనన్న సంగతి నీకు ముందే తెలుసుగదా! అంతకంటే దాచుకోవేందుకు నాకు ఈ జీవితంలో రహస్యాలేం లేవే?”

• • •

ఉత్కంఠ కుళాయిలోంచొచ్చే నీళ్ళలా తన్నుకొస్తోంది పంకజాక్షికి. మొహంలో, ముక్కులో స్పష్టంగా తెలుస్తోంది ఆ వ్యవహారం.

ఇంతలో ప్రక్కన కూర్చున్న కేశవర్ధని మెడ సారించి పుస్తకంలోకి తొంగిచూస్తోంది కంగారుగా.

పంకజాక్షి గారికి కేశవర్ధని తల అడ్డం వచ్చింది. పుస్తకం మూసింది ఆవిడ. కేశవర్ధనిగారికేసి చూసింది.

“ఈ కథ ఏమౌతుందంటారు?” అంది రెండు ఒకటిని. ఒకటి ఏడులా చూసింది రెండు కేసి.

రెండు వినక లేదు, తొంగకలేదు. తొమ్మిదే ధైర్యంగా పుస్తకం అందుకోబోయింది.

ఒకటి చాలుగ్గా వారించింది.

“తెరిటం లేదండి. కథ చాలా బిగువుగా ఉంది.”

బామ్మగారు ఆశ్చర్యంగా చూసింది.

“అవునమ్మా! ఆ జాకెట్టు మరీ బిగువుగా ఉంది కదూ!” అంది కోమలాంగి కేసి చూపిస్తూ.

“జాకెట్టు బిగువుగానే ఉండాలి లెండి బామ్మగారూ!” అంది కేశవర్ధని.

“మేం మాట్లాడేది జాకెట్టు బిగుతుగురించి కాదండి. కథ మంచి బిగువుగా ఉందన్నాను” అంది పంకజాక్షిగారు. అని భుజంమీదికి కొంగు తిప్పుకొని కప్పుకుంది.

“కథ బిగువుగా ఉందంటారా? ఏం కథమ్మా అది?” అంది బామ్మగారు నవ్వుతూ.

“ఏదో లెండి” అంది పంకజాక్షి విసుగ్గా.

“ఈ కాలపు చదువుకున్న ఆడపిల్లలకు విసుగెక్కువైపోయింది” అని మొహం తిప్పుకుంది బామ్మగారు.

తాతగారు సానుభూతిగా నవ్వుతూ ఆవిడ కేసి చూశారు.

“వయసెక్కువైనా తుంటరితనం పోదు” అని విసుక్కుని, తల అటు తిప్పుకుంది బామ్మగారు.

కోపంగా చూసింది కేశవర్ధని.

“ఛా!” అని తల ఎదురుగా తిప్పుకుంది బామ్మగారు. పంకజాక్షి గారు పుస్తకం తెరవబోయింది.

“నేనడిగిన ప్రశ్నకి జవాబే చెప్పలేదు. కథేమౌతుందంటారు?”

“ఏమో! నేనేం చెప్పనండి!”

కథ మధ్యలో ఆపి ఏమౌతుందా అని ఆలోచించడం నాకు మాత్రం సరదా. పోయిన వారం ‘గాజులవేరులు’ అనే కథ మధ్యలో ఆపి ఆలోచించాను. జ్ఞాపకం ఉందిగా! అందులో ఓ పెద్ద మనిషి ‘షిక్కా’ సినిమా కెళ్తాడు. అతని ప్రక్కన బురఖా తొడుక్కుని ఓ వ్యక్తి కూర్చుని ఉంటుంది. ఆ వ్యక్తి గాజుల చేతులు ఈయన మీద పడతాయి. ఈయన వళ్ళు పులకరిస్తుంది. అంత వరకూ చదివి ఏమౌతుందా అని ఆలోచించాను. బహుశా బురఖాలో ఉన్న వ్యక్తి మగాడేమో, ఈ పెద్దమనిషిని ఫూల్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడేమో అనిపించింది.”

“కథ పూర్తిగా చదివే సరికి ఏమైంది?” అని అడిగింది పంకజాక్షిగారు.

“సినిమా ఆట విరామకొస్తుంటే పిల్ల ఆట కూడా చాలా ముందుకి సాగిపోతోంది. ఆ వ్యవహారం అంతా చాలా గమ్మత్తుగా వ్రాశాడండి రచయిత. చివర్లో ఈ ముసుగు పిల్ల- పిల్ల అని ఎంతకు తెలిసిందంటే ఆ వ్యక్తి గొంతులో స్త్రీ గొంతులోని మాధుర్యం బడిగంటలా మోగిందట. ఓ ఇంటి నెంబరు ఇచ్చి రాత్రి రెండవ ఝాముకక్కడికి రండి అంటుంది. ఆ ఆసామి అలా హోటల్లోనూ, అక్కడా, తిరిగేసరికి రెండవ ఝాము అవుతుంది. ఆయాసంగా, ఆశగా ఆ ఇంటి నెంబరు వెతుక్కుంటూ వెళ్తాడు. నెంబరు చూసి ఆశ్చర్యపోతాడు. ‘స్త్రీసదనం’ అనే బోర్డు పెట్టుకున్నారు గాని, ఆ ఇంటి నెంబరు- ఆ నెంబరు తన ఇంటి నెంబరని ఏనాడో మర్చిపోయాడు. గేటు తలుపు తీసేసరికి తోట ప్రక్కనుంచి ఎదురైన భార్యను చూసి గొంతు పిడచ కట్టుకుపోతుంది. ‘రండి మహారాజా! పూలరంగా’ అంటూ భార్య గొంతుకారిపోయిన ఆ మనిషి తల నేలలోకి దింపుకుపోయేట్టు వెటకారం చేస్తుంది”

“మీరనుకున్నట్టు కథ ఎప్పుడైనా ముగిసిందా?” అని అడిగింది పంకజాక్షి.

“లేదనే చెప్పాలి”.

“అయినా ఏ వ్యక్తి మీరు చూడలేదు” అంది పంకజాక్షి.

“మీ వెటకారం నాకర్థం అయింది. అయినా ఓ సారి అన్నం వికటించిందని వంట మానేస్తామా? ఓ చోట తెగిందని చెప్పు పారేస్తామా?” అని ప్రశ్నించింది కేశవర్ధని

ఈ లోపల టకీస్ మహల్ వచ్చింది. అంబోతు ఆగింది. ఓ రెండు టిక్కెట్లు దిగాయి. అయిదు టిక్కెట్లు ఎక్కాయి.

“ఎవ్వి దిగాయ్” అన్నారు దానమురిది.

"రెండు" అన్నాడు చక్రవర్తి.

"ఆయుదెక్కొయ్" అన్నాడు బావమరిది. 'రైట్' అన్నాడు అతనే.

వ్యవహర్తగారు అనగా కండక్టరు టిక్కెట్లు కోశాడు. చక్రవర్తి రెండుసార్లు గంటకొట్టి కదిలించాడు. కొత్తగా ఎక్కిన పిచ్చుకలు సర్దుకున్నాయి. బస్తాలో. మళ్లీ పరుగెత్తుతుంది రథం. పుస్తకం తెరిచింది పంకజాక్షి.

నోరు తెరిచింది కేశవర్ధని.

"మీకు సాధారణంగా ఎవరు వ్రాసిన కథలంటే ఇష్టం?"

"ఒకప్పుడు రంగనాయకమ్మంటే చెవికోసుకునే దాన్ని"

"అవును- నేనూ అన్నం మానేసేదాన్ని! తర్వాత"

"ఆండాళ్లమ్మగారు, సేకమేడలు, బలిపీఠం వరకూ బాగానే ఉన్నాయనిపించింది. ఆ తర్వాతర్వాత. ఆవిడకో పరిధి ఏర్పడిపోయింది. రచనలో అహంభావం కొట్టొచ్చినట్టుండేది.

ఏదో పార్టీ ప్రచారం లాగా ఆవిడ ధోరణులు, నమ్మకాలు, విసుర్లు ప్రచారం చేసుకోవడం కోసం వ్రాస్తూందా అనిపించేది"

"ఈ భావాలన్నీ చాలామంది వ్యక్తీకరించగా విన్నాను. వాళ్ళిప్పటికీ ఆవిడ రచనలంటే మా ఊరు చేగోడీల్లా కమ్మగా ఉంటాయి" అన్నది కేశవర్ధని ఉపమానానికి ముచ్చటగా ముగ్ధురాలౌతూ!

"పోనీ ఇంకెవరంటే ఇష్టం?"

"కొందర్ని అంటే ఇష్టంలేదు. ద్వివేదుల విశాలాక్షి. అరిపిరాల వాళ్లా ఒకప్పుడు బాగా వ్రాసేవారు..ఇంక ఈ లోటస్-వీరు మగో, ఆడో తెలీదు కాని బాగానే వ్రాస్తున్నారనిపిస్తోంది".

పంకజాక్షిగారి అభిమానానికి కాలరు గర్వంగా సర్దుకున్నాను నేను.

"నాకు ఈ లోటస్ ఇంకా నచ్చటంలేదు"

కేశవర్ధని కేసి తీక్షణంగా చూశాను. గుండె కలుక్కుమన్నట్లు అనుమానం వచ్చింది. నచ్చకపోతే ధన్యోస్మి' అని నచ్చచెప్పుకున్నాను. సర్దుకున్న కాలర్నలాగే ఉంచాను.

"ఇంతకీ ఈ కథ ఏమైందో?" అంది పంకజాక్షిగారు.

పుస్తకం తెరిచింది ఆవిడ.

ఇంతకీ ఆ కథ ఏమైందో నాకేగుర్తు లేదు. ఎప్పుడో రెండేళ్ల క్రితం వ్రాసింది. మన పత్రికలు కొంచెం లేటుగా, ఓ రెండేళ్ల తర్వాత ప్రచురించబడింది. మరయితే ఇందాక ఆవిడ చదివిన విషయం ఎలా చెప్పావ్ అని నిలదీస్తారేమో! వంగి నేను చదివాను. ప్రక్కనున్న కేశవర్ధని పైకే చదివింది మరి!

అంతలో గాంధీనగర్ చేరింది.

"హోల్డ్' అన్నాడు వ్యవహర్త.

బ్రేక్ వేశాడు చక్రవర్తి.

కుదుపులో ఆగింది రథం. ఒకళ్ల వళ్లో ఒకళ్లు పడ్డారు జనం. ఎవళ్లమీదా పడే వీలులేని వాళ్లు కింద పడ్డారు.

కోమలి పంకజాక్షి మీదా, పంకజాక్షి కేశవర్ధని మీదా, ఆవిడ బామ్మగారి మీదా, బామ్మగారు యువతి మీదా, యువతి యువకుడి వొళ్ళో, అంతా మీదా పడ్డారు. నెనక్కి మరో కుదుపు కుదిపే సరికి ఎవరి ముద్రలోకి వాళ్లు వచ్చారు తిరిగి. కొత్తగా ఒక ఇద్దరు ఆడవాళ్లు ఎక్కారు. మోకాళ్లకు కొంచెం కింద వరకూ మోటురంగు మాలుకోకలు కట్టారు. పదులుగా రవికలు ధరించి ముళ్ళు వేశారు. కొప్పులు విప్పల్లా మట్టారు. ఇద్దరూ చెరో గంప తెచ్చారు. గంపల పాయంలో జనాన్ని తప్పించుకుంటూ కొనకి చేరారు.

పంకజాక్షిగారు పుస్తకం మళ్లీ తెరిచింది.

• • •

"నువ్వు వివాహితవని తెలుసు. వనీ! ఆ విషయం నేను మాట్లాడటం లేదు"

"మరే విషయం మాట్లాడుతున్నావ్ రాజా" ప్రాధేయపడింది వనిని...

• • •

"నే లేవనమ్మా! ఇక్కడ మధ్య ఇంత చోటుండగా మేం లేస్తేకాని కూర్చోకూడదా!" అంటున్నారు స్త్రీల సీట్లో కూర్చున్న ఓ మిసాలతను. మధ్య వయస్కుడు. పంచెకట్టే మోకాలుపైకి లాక్కుని కూర్చున్నాడు. పోయిన స్టాపులో దిగ్గా మిగిలిన స్త్రీల సీటుపై ఉన్న మగాళ్లలో ఈయనొకడు. తాతగారు, పడుచుపిల్ల, బామ్మగారు దిగేసారు.

కొత్తగా వచ్చిన గంప ఆడంగులు పక్కన మగాడుండగా కూర్చోం అంటున్నారు. పంచకట్టు పురుషుంగుడు లేవనంటున్నాడు. వారు జరిగారు. ప్రక్కనున్న వారిని జరిపారు. డ్రైవర్ కాబిన్ కానుకుని ఉన్న కుర్రాడ్ని గోడకు గట్టిగా నక్కేశారు.

"మీ అన్నగారు వస్తే పక్కన కూర్చోరా?" అన్నాడు పంచ.

"నువ్వు మా అన్నవా? శివయ్యా!" అన్నాయి గంపలు.

"అన్ననుకుని కూర్చోకూడదా?" అన్నాడు పంచ.

"అన్నవా? శివయ్యా!" అన్నాయి గంపలు.

"ఈ ఆడాళ్ల మరీని- మగాళ్ల సీట్లో కూర్చోమంటే ఎవకామందూ చూడరు. అళ్ల సీట్లు మాత్రం కాళీగా ఉంచాలి. దొరసానులు?"

"ఏమ్! దొరసానులూ గిరసానులూ అని కుయ్యకు"

"శివశివయ్యా" అని ఒకరు.

"పోనీ లేగరాదా" అని ఒకరు.

"ఈదేశం బాగుపడదండి. పెధవ దేశం. మగాడి గాలి తగిల్తే ముడిగినట్టు నిటినా గోడవ" అనొకరు.

మాటమీద మాట- మాట వెనుక మాట. మాట ప్రక్కన మాట, మాట క్రింద మాట వినబడుతున్నాయి. అందరికీ అన్ని మాటలూ, అంతా వినబడటం లేదు. కొందరికి కొన్ని వొప్పన కాని వినబడుతున్నాయ్"

[illegible]

పుస్తకం తెరిచి పట్టుకుని గంపలకేసి, పంచకేసి, పంట్లాములకేసి చూస్తోంది తీక్షణంగా.

పంచ లేవలేదు. గంపలు కూర్చోలేదు.

గంపలు పంచల్ని తెరిగేస్తున్నాయి.

పంచలు, పాంట్లు చీరల్ని, కొప్పుల్ని దంచి జల్లిస్తున్నాయ్.

నవ్వే వాళ్లు నవ్వుతున్నారు. పిడికిళ్ల బిగించే వాళ్లు బిగిస్తున్నారు. ముక్కుపుటాలు ఎగరేసే వాళ్ళు ఎగరేస్తున్నారు.

పంకజాక్షి గారు చిరాగ్గానే ఉంచింది మొహం.

కేశవర్ధని తెరిచే ఉంచింది పుస్తకం.

"కథేమైందో-" పంకజాక్షిగారు ఆందోళన పడింది.

కళ్ళను గట్టిగా గిల్లుకున్నాను నేను. జ్ఞాపకం సుఖంగా నిద్రపోయింది.

"ఆడోళ్లు ఆడోళ్లంటూ తెగవాగుతున్నారు. ఆడోళ్ళు లేకుండా ఈళ్లెక్కడ్నుంచి ఊడి పడ్డారో" అందో గంప.

"ఏంటమ్మా ఈళ్ల మగతనం. ఆడోళ్లని ఏడిపించడమేనా? ఈళ్లేనా పౌరుషం ఉన్న మగాళ్లు. ఆడోళ్లమీద పడి ఏడవటం ఎందుకో! దేశం ఏలలేక ఆడదానికి కట్టబెట్టినోరు- ఎందుకో ఈ గీర్వాణం!" అంది మరోగంప.

"మాకూ ఉన్నారు ఆడంగులు. మీ అన్ననుకుని కూర్చోకూడదా?"

"ఏంటయ్యా! మీకూ ఉన్నారా ఆడంగులు. పెపంచంలో నీకే ఉన్నారా ఆడంగులు. ఉంటే ఆళ్లని అందరి పక్కలా కూకోబెట్టి తిప్పు. అన్నవంటావేటి మాటమాటకి. నువ్వు మా అన్నేటి?"

"ఆడంగులున్నారంట పెద్ద మగోడు"

"ఆడంగులున్నారట ఆడంగులు"

"సిగ్గులేదు చెప్పుకునేందుకు"

"ఏటో ఈ మగోళ్ల గొప్ప. మావోళ్లు చదువుకోటంలేదా! ఉద్యోగాలు చేస్తున్నారు. ఊళ్లేలుతున్నారు...అసలు ఆడోళ్లు లేకుండా ఈ మగోళ్లు ఎక్కడ్నుంచి వచ్చారంట?" అంది గంప మళ్లీ.

"చేలాళ్లే ఉద్యోగాలు. ఏలాళ్లే దేశాలు. ఎహె! ఊర్కోవమ్మా"

"మాటాడబాకయ్యా నువ్వు..."

గాంధీనగర్ దగ్గర ఎక్కిన గంపలు కమ్మ ఆస్పత్రి దగ్గర దిగేవరకూ ఆడా మగా యుద్ధం హోరాహోరీ సాగింది. కమ్మ ఆస్పత్రి దగ్గర గంపలు రెండూ, పంచా దిగిపోయాయి. కొన్ని నవ్వులూ, కొన్ని రోషాలూ మిగిలాయి బస్సులో.

"మీ అన్ననుకొని..." అంటూ ఏదో అంటున్నాడు పంచనడుస్తూ.

"ఛీ ఎహె" అంటున్నాయ్ గంపలు.

వినబడుతూన్న మాటల్ని దూరం చేస్తూ బస్సు కదిలిపోయింది.

[illegible]

"రైటు, హోల్డ్"- రెండు టికెట్లు దిగాయ్. మూడెక్కాయి అంటున్నారు చక్రవర్తి, వ్యవహర్త ల్లిద్దరు బావమరిదో మొ. వారు.

మార్కెట్ వచ్చింది.

గబగబా దిగిపోయింది పంకజాక్షిగారు. బస్సులోంచి వెలుగు వడివడిగా వెళ్లిపోయింది.

చాలామంది దిగారు బస్సులోంచి.

కేశవర్ధని కూడా దిగిపోయింది.

"రైట్"

రథం కదిలింది చిట్టినగర్ వైపు.

పంకజాక్షిగారు జన సముద్రంలో, అనంతంలో కలిసిపోయినట్టున్నారు. దృష్టికానలేదు.

ఉస్సురంటూ కూలబడ్డాను నేను.

ఆ కథలో ఏమైందో జ్ఞాపకం వచ్చింది.

• • •

చివర్లో రాజా, వనీ ఒకర్నొకరు పట్టుకుని విరగబడి నవ్వుతారు.

"ఎంత భయపెట్టావ్ రాజా" అంటూ వనిని రాజా విశాలమైన ఛాతీమీద తలవాలుస్తుంది.

• • •

ఎదుటి సీటుమీద ఏదో కనబడింది.

"జ్యోతి"- నా కథ పడ్డ "జ్యోతి"

అయ్యో! పంకజాక్షి- "జ్యోతి"

"కథేమైందో" అంది కేశవర్ధని.

పుస్తకం తెరిచింది పంకజాక్షి.

"ఊహ చెదిరిపోయింది నాకు.

• • •

నాలుగు వేలం వరకు అదే బస్సులో, అదే 'టైములో, అదే 'జ్యోతి' పట్టుకుని తిరిగాను. కాని ఫలితం శూన్యం. మరోసారి పంకజాక్షి (గారు) కనిపించలేదు.

"కథేమైందో తెలిసిందా పంకజాక్షిగారూ! రాజా, వనిని విడిపోయారనుకుంటున్నారా? లేదు పంకజాక్షీ! లేదు. అటువంటి ఆలోచన వద్దు. రాజ నాటకం ఆడాడు సీరియస్‌గా. అంతే పంకజాక్షి!"

"ఎంత కష్టపడ్డావు పంకజాక్షి వదనాలని" అని మూలగడం,

"ఏమైందో పంకజాక్షి" అని అనుకోడం మాత్రం మిగిలింది నాకు.

చివరలో నోటు:

పంకజాక్షి గారికి!

మీ 'జ్యోతి' నా దగ్గరే క్షేమంగా ఉంది. కాలవ కవతల ప్రక్కన ఓ చిన్న ఇంట్లో ఉంటున్నా. కావాలంటే వచ్చి పట్టుకెళ్లండి. ఒకవేళ మీరు వివాహితులైతే ఈ 'జ్యోతి' సంగతి మర్చిపోయి నా దగ్గరే ఉండనీండి.

ఇట్లు
లోటస్

గళ్ళ నుడికట్టు – 36



# పిల్లల కోసం

విజయశ్రీ

సుధాకరరావు రోజూలాగే ప్రొద్దున్నే లేచాడు ఆరున్నరకి, కెన్‌వుడ్ డబుల్‌కేసెట్ డెక్ స్టీరియో రిసీవర్ సిస్టమ్ ఆటోమాటిక్‌గా ఆనయినవెంటనే.

"అంత లౌడ్‌గా ఎందుకు పెడతారు" అంటూ విసుక్కుంది వాళ్లావిడ ఇటువైపునుంచి అటువైపుకి వళ్లంతా తిప్పుకుని. కళ్లుమూసుకునే అంది ఆనాలుగుమాటలూ. సుధాకరరావు సౌండ్‌సిస్టమ్ ఆఫ్ చేశాడు వెంటనే. నింపాదిగా బాత్‌రూమ్‌లోకి తడుముకుంటూ వెళ్లి లైట్ ఆన్‌చేసి కాలకృత్యాలు మొదలు పెట్టాడు. ఇరవై నిముషాల్లో అన్నిపనులూ ముగించుకుని బయటకివచ్చి గాఢనిద్రలోకివెళ్లిపోయిన వాళ్లావిడకేసి ఒకసారి చూసి చప్పుడుచెయ్యకుండా అడుగులో అడుగు వేసుకుంటూ వాకిన్ క్లాసెట్‌లోకి నడిచాడు. నిన్నరాత్రే రెడీగాపెట్టుకున్న బట్టలు తీసి వేసుకున్నాడు. తడితువ్వాలు పట్టుకెళ్లి బాత్‌రూములో ఆరేశాడు జాగ్రత్తగా గ్లాస్ పార్టిషనుమీద. ఒకసారి అద్దంలోకి చూసుకుని టై సర్దుకుని తలదువ్వుకున్నాడు. దువ్వెన వెంటనే కడిగి తుడిచి దానిప్లేసులో ఉంచాడు. నెంపాదిగా బెడ్‌రూమ్ లోంచి చప్పుడు చెయ్యకుండా లివింగ్‌రూమ్‌లోకి వచ్చాడు.

టివి ఆన్ చేసి న్యూస్‌విందామని అనుకున్నాడుకాని మనస్సుమార్చుకున్నాడు. అప్పుడే ఏడయింది. త్వరగా బ్రేక్‌ఫాస్ట్ తిని బయటపడదామని కిచెన్ వేపు నడుస్తోంటే ఫోన్‌రింగయింది లౌడ్‌గా. ఒక్కసారి ఫోన్‌దగ్గరకి దూకినట్లు సమీపించి రిసీవరెత్తాడు.

"మే ఐ స్పీక్ టు డాక్టర్ కొంటి ప్లీజ్? " సన్ననిగొంతుక వినిపించింది ఫోన్లో.

"యస్, దిస్ ఈజ్ డాక్టర్ కొంటి స్పీకింగ్, మే ఐ నో హూ ఈజ్ కాలింగ్? "

"దిస్ ఈజ్ జెనిటెక్ లేబ్. ప్లీజ్ హోల్డ్ ఫర్ ఒన్ సెకండ్. ఐ విల్ కనక్ట్ యూ టు డాక్టర్ యాష్టన్. "

కొన్ని నిముషాలు నిశ్శబ్దం. కాస్సేపు సంగీతం వినిపించింది. రిసీవర్ చెవిదగ్గరుంచుకునే దగ్గరలోనే ఉన్న సోఫా మీద కూర్చున్నాడు. నిన్నరాత్రి పడుకోబోయేముందే అనుకున్నాడు, అప్పుడే ఆరువారాలు పైగాఅయిపోయింది జెనిటెక్ వాళ్లతో మాట్లాడి , ఇంతవరకూ ఏకబురూ లేదేమిటా అని.

"సారీ టు హేవ్ కెప్ట్ యూ సోలాంగ్ డాక్టర్‌కొంటీ, దిసి ఈజ్ మేరీ యాష్టన్ హియర్........ " పదిహేను నిమిషాలు జరిగిందా ఫోను సంభాషణ.

* * * * * *

క్రిందటి సంవత్సరం ... మార్చి 22వ తారీఖు... ఎక్స్‌ప్రెస్ డెలివరీలో వచ్చింది ఒక పెద్ద మణీలా ఎన్వలప్. తన మేకింటోష్ కంప్యూటర్ ముందుకూర్చుని ఫైనల్‌డ్రాఫ్ట్ తయారు చేస్తున్నాడు ఫిన్లాండు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సులో తను చదవబోయే పేపరు. మాడిసన్‌నుంచి తనతోకలిసి పరిశోధనలుచేస్తున్న నరేందర్ దగ్గరనుంచి కొన్నికేల్కులేషన్లు రావాలి. ఈవేళరాకపోతే వెంటనే ఫోనులోపిలిచి ఫాక్సుచెయ్యమందామనుకుంటున్నాడు. ఎన్వలెప్ చేతికిరాగానే తొందరగా చింపి లోపలికాగితాలు బయటికి తీశాడు. అవి నరేందర్ దగ్గరనుంచి కాదు, కాలిఫోర్నియాలో ఉన్న జెనిటెక్‌లాబ్ నుంచి. ఏదో షాక్సు కొనమని సొలిసిట్‌చేస్తూ వ్రాసిన ప్రొమోషనల్ లిటరేచరనుకున్నాడు. వెంటనే వేష్టుపేపరు బాస్కెట్‌లో పడేశాడు. స్వివెల్ చైర్‌లో తనకంప్యూటర్‌వైపు తిరిగాడు కొంచంవిసుగుతో, కొంచం నిరుత్సాహంతో. ఒక్కక్షణం ఆలోచించి బాస్కెట్‌లోంచి ఆ కాగితాలుమళ్లీతీసి డస్కుమీద పరిచి చదవటం ప్రారంభిచాడు.

కళ్లు ఉత్తరంచివరున్న సంతకంమీదకి వెళ్లాయి. మేరీ యాష్టన్ ... ఆపేరు ఎప్పుడూ వినలేదు. ఎవరీ మనిషి?.. ఎంత ఆలోచించినా గుర్తుకి రావటంలేదు. ఇది తప్పకుండా ఎడ్వర్టైజుమెంటు అని నిర్ణయించుకున్నాడు మనస్సులో. అయినా ఉత్తరం చదవటం ప్రారంభించాడు. రెండు పేరాలు చదివాడు. కాలిఫోర్నియాలో ఏదో స్పెర్మ్‌బేంక్ గురించిన విషయం. మూడో పేరాలోకి వచ్చాడు.....

We are able to identify several potential donors for depositing their sperm in our bank. Our research was indeed based on a comprehensive data source. There is no obligation for you to participate in this project. After studying the remaining pages in this document, if you can persuade yourself that you are a suitable target individual, please supply us with the information requested on pages seven, eight and nine of this document and return to us in the enclosed envelope.....
మిగతా పేజీలన్నీ ఆగకుండా చదివేశాడు.

ప్రపంచంలో చాలా తెలివితేటలు గలవాళ్లని, తమ మేధాశక్తి, సృజనాశక్తి ఉద్యోగరీత్యా గాని, మరొకవిధంగాగాని ప్రదర్శించిన వాళ్లని సెలక్టుచేసి వాళ్లదగ్గరనుంచి స్పెరమ్ (వీర్యం) సేకరించి ఫ్రీజ్‌చేసి ఒక బేంక్‌లో నిలవ చేస్తారు ఈ జెనిటెక్ లాబ్ వాళ్లు. చక్కని తెలివితేటలుగల పిల్లలు కావాలనుకున్నవాళ్లు ఈ స్పెరమ్ అడిగితీసుకుని వాడుకోవచ్చును. అయితే అడిగినవాళ్లకల్లా స్పెరమ్‌ని దానంచెయ్యదు ఈబేంక్. అర్హతున్నవాళ్లకే ఇస్తారు. పైగా పెళ్లి చేసుకుని సుఖంగా దాంపత్యజీవితం గడుపుతూ తగిన ఆర్థిక స్తోమత ఉన్నవాళ్లకే ఇది.

* * * * *

షుమారు రెండేళ్లక్రితంసరిగ్గా ఇదేరోజనుకుంటాను మెక్నాటన్ ఫౌండేషన్ దగ్గరనుంచి ఫోనుకాల్ వచ్చింది సుధాకర్‌కి.

" You have been selected for a McNaughton Fellowship. We do not know if you have heard of us before. This fellowship means you will receive about $ 500,000 over the next three years. You are free to do what ever you want to do with it. This is a recognition of your creativity and promise.This is awarded by our Foundation in the hope that you will be able to continue your work without any encumberances...."

అసలా ఫౌండేషన్ పేరే తను ఎప్పుడూ వినలేదు. మెక్నాటన్ ఫౌండేషన్ ప్రైజ్ వచ్చినట్లు ఊళ్లో ఉన్న మిగతా ఇండియన్సుకి తెలియటానికి కొన్నాళ్లు పట్టింది. ఇండియా ఓవర్సీస్ అనే పత్రికలో ఈసంగతి ఒకచిన్నపేరాగ్రాఫ్ పడింది కొన్నాళ్లు పోయాక. ఆవార్త చదివిన స్నేహితులు కొందరు ఈయన్ని వెంటనే పిలిచి కంగ్రాచులేషన్లు చెప్పారు. ఆరునెలలు పోయాక ఆవూళ్లో తెలుగు అసోసియేషన్ వాళ్లు ఈయనకి ఒక చిన్నసన్మానం కూడా చేశారు.

కొంటి సుధాకరరావు అమెరికావచ్చి ఇరవైరెండు సంవత్సరాలయింది. తను ఈదేశం రాకపూర్వం తన భవిష్యత్తు గురించి అనేకరకాల కలలుగంటూ ఉండేవాడు. కాని పేరుప్రఖ్యాతులుగన్న విజ్ఞానవేత్త నవుతానని అనుకోలేదు. చిన్నతనంలో వాళ్లతాతయ్యతో డంబాలు కొడుతూండేవాడు నేను ప్రపంచమంతా తిరిగివస్తాను పెద్దయ్యాక అంటూ. గత అయిదు సంవత్సరాల్లోనూ ఎన్నో అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొని ఉపన్యాసాలివ్వడంవల్ల ఆమాట నిజమయిందనే చెప్పాలి. అమెరికను సిటిజన్‌షిప్ తీసుకున్నతర్వాత కూడా భారతదేశంలో పత్రికలన్నీ ఇతన్ని గురించి వ్రాసినప్పుడల్లా ప్రఖ్యాత భారతీయశాస్త్రవేత్త డాక్టరు సుధాకరరావు అనే రాస్తాయి ఇప్పుడుకూడా.

అమెరికావచ్చి డాక్టరేటు డిగ్రీసంపాయించి రెండుసంవత్సరాలు పనిచేశాక ఇండియావెళ్లి పెళ్లిచేసుకొచ్చాడు శారదని. శారద యంబిబియస్ పాసయివచ్చింది. ఎఫ్. ఎమ్.జి లు పాసవ్వాలిన్సన పరీక్షలు, స్పెషలైజ్ చెయ్యటానికి ఫెలోషిప్పులు, రెసిడెన్సీ-- శారద ఇవన్నీ పూర్తిచేసిందాకా పిల్లలకోసం వాళ్లు ప్రయత్నించలేదు. తర్వాత శారద తనప్రైవేటు ప్రాక్టీస్ స్థిరపడిందాకా ఆగుదామంటే సుధాకరరావు అలాగే నన్నాడు. అలా పదిహేను సంవత్సరాలనుకోకుండా గడిచి పోయాయి. తీరా ప్రయత్నం ప్రారంభించాక ఎన్నాళ్లకీ ఫలితం దక్కక పోవటంతో శారద ప్రోత్సాహంతోటే వాళ్లిద్దరూ టెస్టులు చేయించుకున్నారు. శారదకున్నకాంప్లికేషన్సుతో పిల్లలు పుట్టడం వీలుకాదని తేలింది. ఈ విషయం తెలిసిన కొన్నాళ్లపాటు వాళ్లజీవితాల్లో అనుకోని నిరుత్సాహం వాళ్లని కష్టపెట్టింది. కాని ఇద్దరూ ఉద్యోగరీత్యా నిమగ్నులైపోయి ఆ పరిస్థితులకి తట్టుకోగిలిగారనే చెప్పాలి.

రెండేళ్లక్రితం సుధాకరరావు తల్లి శాంతమ్మగారు వచ్చి నాలుగు నెలలపాటు ఉండివెళ్లింది. తనతల్లి మంచితనంగురించి ఎంతోగొప్పగా చెప్పుకుంటూ ఉండే సుధాకరరావుకి ఆనాలుగునెలల్లోనూ చూసినతల్లి తనతల్లిలా కనిపించలేదు. ఉన్ననాళ్లు శాంతమ్మగారు తనకోడలి గొడ్రాలితనం గురించే మాట్లాడింది ఊళ్లో తెలుసున్న వాళ్లందరితోటి. చివరకి వెళ్లిపోయేరోజున ఎయిర్‌పోర్టులో పక్కకితీసుకెళ్లి శాంతమ్మ సుధాకరరావుతో అంది, "ఎంతోమంది శుభ్రమైన అందమైన పిల్లలని చూపిస్తే యంబిబియసు పిల్లంటూ ఈ అందకత్తెని చేసుకున్నావు. ఇప్పటికయినా మించిపోయిందేమీలేదు. ప్రతివాళ్లూ శాశ్వతంగా ఒకళ్లతోటే మడిగట్టుకు కూర్చోటంలేదు." ఆమాటలు విన్నతర్వాత అమ్మమీద మమకారం తగ్గకపోయినా గౌరవం పోయింది. ఏమీ అనకుండా జాగ్రత్తగా ప్రయాణంచేసి వెళ్లు అని సాగనంపేశాడు.

తనకి పిల్లలు పుట్టరని తెలిశాక శారద ఎవరినయినా పెంచుకుందామా అని ఒకటి రెండుసార్లు అడిగింది. పెంచుకున్న పిల్లలని మనస్వంత పిల్లలుగా ప్రేమించగలమా? అన్నాడు సుధాక ర్.

స్పెరమ్‌బేంక్ నుంచి రిక్వెస్టు రావటంతోటే మళ్లీ పిల్లలని పెంచుకోవటం గురించి ఇద్దరిమధ్యన రెండుమూడుసార్లు చర్చలు జరిగాయి. తనకి అభ్యంతరంలేదని ఖచ్చితంగా శారద చెప్పలేదు కాని నాకడుపునపుట్టినవాళ్లే నాపిల్లలు, మరెవ్వరితోనూ నాకు సంబంధం అనవసరం అంది ఒక రోజున.

మరొకరోజున చాలాసేపు డిస్కషనయింతర్వాత "ఎన్నిబేంకుల్లో డిపాజిట్ చేస్తారు? " అని అడిగింది కోపంగా.

"ఎక్కడో పుక్కిటి పురాణాల్లో జరుగుతాయిగాని ఇలాంటి పరిస్థితులు మామూలు మనలాంటివాళ్ల జీవితాల్లో తటస్థ పడతాయని అనుకోలేదు. ఋషులు, దేవతలు, దేవుళ్లు తమవీర్యం ఎక్కడ వదిలేసినా ఏదో రకంగా ఎవరోఒకరిజన్మకి కారణమవ్వటం విన్నాం. మీరంత గొప్పవాళ్లనుకుంటే మరొక పెళ్లి చేసుకోండి నాకేమీ అభ్యంతరం లేదు "అని కూడా అంది.

శారద మనస్సులో అనేకరకాల ఆలోచనలు చెలరేగాయి. మేధావంతుడయిన భర్త ఉన్నప్పటికి అతనిసంతానానికి తను మాతృత్వాన్ని ఇవ్వలేక పోయినందుకు చాలాచిన్నపుచ్చుకుంది. సుధాకర్ సంతతి విజ్ఞానవంతులు, మేధావంతులు కావచ్చునని ప్రపంచంలో ఇంకెవళ్లో గుర్తించటంతో ఈ ఆవేదన మరింత కష్టపెట్టింది

శారదని. తను సహజంగా తల్లి కాలేకపోయినా తన భర్త సంతానానికి పెంపుడు తల్లిగానయినా ఉండేఅవకాశం వస్తే బాగుండునని ఎన్నోసార్లు అనుకుంది.

చివరికి ఒకసారి చాలాసీరియస్‌గానే అంది. "ఎవరికో తెలియనివాళ్లకి దానంచేసే బదులు తెలుసున్న వాళ్లకెవరికయినా యిచ్చి ఆఫలితం మనం దక్కించుకోవచ్చుగా. "

సర్రొగేట్‌గా ఎరుగున్నవాళ్ల నెవరినయినా ముందుగానే ఏర్పాటు చేసుకుందామా అని ఇద్దరూ కలిసి ఆలోచించారు. ఈ దేశంలో డబ్బుకోసం సర్రొగేట్‌గా ముందు ఉంటానని ఒప్పుకుని, తీరా బేబీ వచ్చాక బేబీమీద మమకారంచంపుకోలేక తమకికూడ బేబీపై హక్కులున్నాయి అంటూ కోర్టుకెళ్లిన వాళ్లున్నారు. అంచేత ఆవిషయంగురించి ఎక్కువగా పరిశీలించలేదు.

శారదలో అటువంటి ఆలోచనలుంటాయని సుధాకరరావు అనుకోలేదు ఎప్పుడూ. కొంత ఆశ్చర్యం కొంత అనుమానం తో కొన్నాళ్లు గడిపాడు.

తనుకారణంగా పుట్టిన పిల్లలు ఎక్కడో తనకి తెలియనిచోట పెరుగుతున్నారని తెలిసి ఎలా సంబంధంలేనట్టు ఉండడం?

ఒకవేళ ఆ పిల్లో పిల్లవాడో పెద్దయిన తర్వాత తనపుట్టుపూర్వోత్తరాలు ఎలాగో తెలుసుకుని తనదగ్గరకి వచ్చి " నీవు నాకు తండ్రివి" అని చెపితే ఎలా ఉంటుంది. తను పెంచిన వాళ్లే తన పిల్లలా? తను కారణంగా పుట్టిన వాళ్లందరూ తనపిల్లలు కాదూ?

సందేహాలతో సతమతమయ్యాడు కొన్నాళ్లు.

చివరికి ఒకరోజున జెనిటిక్ లాబ్ వాళ్లకి సరే అని ఉత్తరం వ్రాశాడు.

సుధాకర్ మనస్సులో స్పెరమ్ బేంక్‌కి డొనేషన్ ఇద్దామన్న నిర్ణయం ఎప్పుడు జరిగిందో ఖచ్చితంగా చెప్పడం కష్టం. అతని మాటల ధోరణిబట్టి గ్రహించింది శారద. ఆనాటినుంచి సర్రొగేట్‌తల్లి విషయం గురించి ఆలోచిస్తూనే ఉంది. ఇండియాలో తన స్నేహితురాలు శర్మిష్ఠ కి కూడా వ్రాసింది.

మెడికల్ కాలేజీలో చదువుకుంటున్నప్పుడు శారద, శర్మిష్ఠ లు ఎంతో క్లోజ్‌గా ఉండేవారు. ఒకరి మనస్సులో విషయం మరొకరికి పూర్తివివరాలతో చెప్పుకునేవారు ఏమి దాచకుండా.

"ఏ మగవాడితోనూ సంబంధం లేకుండా పిల్లలని కని తల్లిగా ఉండగలిగితే ఎంతబాగుండునో. మన పాడుసంఘం అటువంటి ఆలోచనలు చేస్తేనే ఉరేసుకుని చావమని శాసిస్తుంది. మగతనానికి తలపాగ గట్టి ఆడవాళ్లని అధోలోకానికి అణగదొక్కే సంఘం ఇది. " అంది శర్మిష్ఠ ఒక రోజున.

"ఎందుకే పాపం అలా అంటావు. నీకు మగవాళ్లంటే ఇష్టంలేక అలా అంటున్నావు. అందరి మగవాళ్లు అధికారం చెలాయించే రకం కాదు. " శారద మందలించేది.

"నువ్వెప్పుడూ వాళ్లని వెనకేసుకు వస్తూనే ఉంటావు. నాకు వాళ్లలో చెప్పుకోదగ్గ సౌహార్ద్రం, సౌందర్యం ఏమీ కనిపించలేదు. స్త్రీస్వరూపంలో ఉన్న సౌందర్యం, సౌహార్ద్రిత, సౌమ్యత, మాతృత్వభావం చస్తే వాళ్లకి రావు."

"బ్రహ్మదేవుడు పరిష్మనిస్తే నువ్వు మరొక ఆడదాన్ని చేసుకుని పిల్లలని కనేటట్లున్నావు చూస్తూంటే."

"బ్రహ్మదేవుడు చేసిన పొరపాటే అది. లింగబేధాలతో ప్రపంచాన్ని రెండు ముక్కలు చేశాడు."

"అతనిది కాదమ్మాతప్పు. అది దక్షప్రజాపతి ఘోరమ్మా."

ఇటువంటి ఎడతెగని వాదాలతో వారి స్నేహం నిత్యచైతన్యవంతంగా ఉండేది. తను పెళ్లిచేసుకుని అమెరికా వచ్చేటప్పుడు ఇద్దరి మనస్సులు లోలోపల ఎంతో మథన పడ్డాయి.

సౌందర్యవతి, విజ్ఞానవంతురాలు. సృజనాశక్తిలో శర్మిష్ఠకు సాటి ఎవరూ లేరని చెప్పాలి. కథలు వ్రాసుంధి, కవిత్వం వ్రాస్తుంది. ప్రఖ్యాత చిత్రకారిణి. శర్మిష్ఠ రావు వ్రాసినవి, శర్మిష్ఠరావుగురించి వ్రాసినవి ప్రతిపత్రికలోనూ ప్రచురింపబడుతూనే ఉంటాయి అస్తమానూ ఇండియాలో.

* * * * * *

" I will be very busy next week. I think I can make myself available on 15th and 16th of this month. It is possible to leave here on 14th evening"

" I will take care of the travel and hotel reservations for both of you. Please say hello to Mrs. Konti. I am looking forward to see both of you."

ఫోను హేంగప్ చేసి, బెడ్‌రూమ్‌లోకి వెళ్లి శారదని కదిలించి లేపి ఎనిమిది గంటలవుతోందని హెచ్చరించి వెళ్లిపోయాడు.

శారద నిన్న రాత్రంతా కాల్‌లో ఉంది. లేద్దామా వద్దా అని ఆలోచిస్తోంది. మళ్లీ ఫోన్ రింగయింది. మెస్సేజి వదుల్తారు కావలిస్తే అని కాస్సేపు ఊరుకుంది. కాని ఫోను రింగవటం మానలేదు. రికార్డింగ్ మెషీన్ ఆన్ చెయ్యటం మరచిపోయాడు సుధాకర్. లేచి ఫోను ఎత్తింది. ఓవర్సీస్ కాల్. ఆపరేటర్ మాటలు గబగబా దొర్లిపోతున్నాయి. పెర్సన్ టు పెర్సన్ కాల్ శర్మిష్ఠ దగ్గిరనుంచి.

"OK operator, I will accept the call." శారద, శర్మిష్ఠ బహుశః ఒక గంటసేపు మాట్లాడుకుని ఉంటారు. ఫోన్ పెట్టేసిన వెంటనే గబగబా తయారయి హాస్పటల్‌కి వెళ్లి పోయింది. శర్మిష్ఠ అమెరికా వస్తోంది. ఆమె మనస్సులో ఏదో నిర్వచించలేని సంతృప్తి ప్రవేశించింది. __________

## LAKSHMI PALACE

**********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics

(Limited to infants; children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

********************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
********************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE. | 85 BRUNSWICK WOOD DR. |
| NEW BRUNSIWCK | EAST BRUNSWICK |
| NJ 08901 | NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

## PACIFIC CONTRACTS, INC

- * Imports/Exports
- * Offshore Manufacturing
- * Offshore Film Production

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**

## KAMALA ENTERPRISES

### INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# అన్వేషణ

ఈ మధ్యే నాకు పెళ్ళి నిశ్చయమైంది. వయసులో వున్న ఒక అబ్బాయిగా అంత కంటే ఆనందించే విషయం మరొకటి ఏముంటుంది? అయితే ఇక్కడ బాధ కలిగించే విషయం ఏమిటంటే ... ఆ అమ్మాయిని నేను చూడక పోవటమే!

ఆ రోజు అమ్మాయిని చూసొచ్చి అంది అమ్మ-

"అమ్మాయి బాగుండటంతో ముహూర్తంకూడా ఒకేసారి నిశ్చయం చేసుకొని వచ్చేసాం. ప్రత్యేకంగా నువ్వు చూడాల్సిన అవసరం లేదు!"

మంచి శీతాకాలంలో అర్థరాత్రి రెండు బక్కెట్ల చన్నీళ్ళు నెత్తిన గుమ్మరించినట్టయింది నా పరిస్థితి. చిన్నగా మామయ్య దగ్గరకు వెళ్ళి అడిగాను. "ఒక దారుణమైన చర్యలో నువ్వూ భాగం పంచుకున్నావా మామయ్యా"

"దారుణమైన చర్యా? ఏమిట్రా అది?" అర్థం కాని అయోమయంలో అడిగాడు మామయ్య. ఆ మాటలకు ఉక్రోష పడుతూ అన్నాన్నేను "ఆ అమ్మాయిని నేను చూసే అవసరం లేదా? మీ పాటికి మీరు చూసి కామ్‌గా పెళ్ళి సెటిల్ చేసెయ్యటమే"

ఆ మాటలు విని చిన్నగా నవ్వుతూ అన్నాడు మామయ్య.

"ఓహో! అదా సంగతి. నాకు కొంచెం జనరల్ నాలెడ్జి ఎక్కువని నీకు తెలుసు కదరా! మరి అంత నాలెడ్జి వున్న ఈ మామయ్య చాతకాని వాడిలా కామ్‌గా వస్తాడని నువ్వెలా అనుకున్నావు? వాళ్ళను మాటల్లో పెట్టేసి నీకు కాబోయే భార్య పేరు చదువుతున్న కాలేజి పేరు - చదువుతున్న డిగ్రీ అన్నీ తెలుసుకొని నీ దగ్గర కొచ్చేసరికి మరచి పోతానని ఓ చిన్న సిగరెట్ ప్యాకెట్ ముక్క మీద రాసుకొచ్చాను. దానిని బట్టి నువ్వు ఆ వూరెళ్ళి ఆ అమ్మాయిని కలుసుకో ఓకే!"

హృదయంలో నుంచి తన్నుకొస్తున్న ఆనందానికి ఆనకట్ట వెయ్యలేక మామయ్య రెండు చేతులూ పట్టుకొని "థ్యాంక్యూ మామయ్య! థ్యాంక్యూ!" అన్నాను.

చిన్న సిగరెట్ ప్యాకెట్ ముక్క నా చేతిలో పెడుతూ అన్నాడు మామయ్య-

"సిగరెట్ రేట్లు విపరీతంగా పెరిగి పోయాయి. బహుశా 'గల్ఫ్ వార్' ప్రభావం వల్లనేమో! ఒక ప్యాకెట్టు అయిదు రూపాయలమ్ముతూంది"

మామయ్య బాధ నా కర్థమైంది. జేబులో నుంచి పది నోటు తీసి "సిగరెట్ ఫ్యాక్టరీ తీసుకొచ్చి నీ ముందుంచినా నీ రుణం తీరదు. ఈ పది వుంచు మామయ్యా" అని చెప్పి అట్టమీద అడ్రెస్ చూశాను.

అభిషిక్త, ఫస్ట్ బి.ఏ., మంగమ్మ కాలేజి !!!అని వుంది.

"అభిషిక్తా!" నా పెదవులతో పాటు హృదయం పలికింది. ముందుగా అభిషిక్తకు ఓ లెటర్ రాసి నే నొస్తున్నట్టుగా తెలియ జేయాలనిపించింది. లేడికి లేచిందే ప్రయాణమన్నట్టుగా అప్పటికప్పుడు ఓ తెల్ల కాగితం తీసుకొని రాయటం మొదలు పెట్టాను.

అభిషిక్తా!

ఎవరనుకున్నావో...? నింగి మీది జాబిల్లి లాంటి నిన్ను అందుకోబోతున్న నీ - రవివర్మ!

ముక్కు మొహం చూసుకోలేదు. అప్పుడే ఏక వచనంతో సంబోధిస్తున్నాడేమిటా అని కోపం తెచ్చుకున్నావా...? 'ప్రేమ' ఎప్పుడూ ఏకవచ నంతో వుంటేనే బాగుంటుంది.

ముందు నీ పేరు చూశాను. ఆ తర్వాత నీ క్వాలిఫికేషన్ చూశాను. అయినా వయసులో వున్న అమ్మాయికి ప్రేమించే హృదయం కంటే గొప్ప క్వాలిఫికేషన్ మరేంకావాలి?

ఈ పెద్ద అనే మనుషులను చూశావా... ఎంతటి దారుణమైన మనస్తత్వాలో వీళ్ళవి! నిన్ను నా వాళ్ళు - నన్ను నీ వాళ్ళు చూస్తే సరి పోతుందా? మనం చూసుకోవలసిన అవసరం లేదా?

నిన్ను అమ్మ చూసొచ్చిన రోజు నాతో ఏం చెప్పిందో తెలుసా? నువ్వు బాగున్నావట! పెద్ద పెద్ద కళ్ళూ,ఎర్రటి చిన్ని చిన్ని పెదాలూ,గులాబి రంగుతో మెరుస్తున్న చెక్కిళ్ళూ! ఇంకా చాలా చెప్పింది. మరి ఇన్ని చెప్పిన తర్వాత నిన్ను చూడకుండా నేనెలా వుండగలను? వుండలేక రేపే వచ్చేస్తున్నాను.

మరి కాలేజీలో నీలాంటి అమ్మాయిలే (నీ అంత అందమైన వాళ్ళు కారనుకో) చాలా మంది వుంటారు కదా! నిన్ను గుర్తు పట్టేదెలా? ఒక పని చేద్దాం. కాలేజి వదిలే టైమ్‌లో నేను గేట్ ఎంట్రన్స్ దగ్గర వైట్ ప్యాంట్ మీద స్నఫ్ కలర్ షర్ట్ 'టక్' చేసి చేతిలో నీకు మొదటి లేఖ రాసిన 'పెన్' పట్టుకుని నిలబడి వుంటాను. అప్పుడిక నా గురించి పట్టించుకునే బాధ్యత నీదే!

వస్తున్నాను మరి
నీ రవివర్మ

వ్రాసింది మరోసారి చదువుకొని పోస్ట్ చేశాను. మరుసటి రోజే నా ప్రయాణం.

* * *

నేను ఆ వూళ్ళొ దిగేసరికి పదిన్నర అయ్యింది. మంగమ్మ కాలేజి ఎక్కడుందో తెలుసుకొని చిన్నగా అక్కడికి చేరుకున్నాను. కాలేజి వదలటానికి ఇంకా అరగంట టైముంది!

నాకు చాలా ఆనందంగా వుంది. నా జీవితంలో నేనంతటి 'థ్రిల్' ఎప్పుడూ అనుభవించలేదు. మన సంతా ఉద్విగ్నంగా వుంది. కలల్లో తేలిపోతున్న నాకు కొద్దిసేపటి తర్వాత కాలేజీ వదిలిన సూచనగా బెల్ వినిపించింది.

నేను గేటు ప్రక్కగా వచ్చి నిలుచున్నాను. గుంపులు గుంపులుగా బయటకు రావటం మొదలు పెట్టారు స్టూడెంట్స్! మధ్యాహ్నం ఒంటి గంట సూర్యుడు సతాయిస్తున్నాడు.

నా వైపు ఏ అమ్మాయి అయినా పరీక్షగా చూస్తుం దేమో అని నా కళ్ళు అమ్మాయిల వైపు వెతుకుతున్నాయి.

ఎవరూ చూడటం లేదు సరికదా! నన్ను దాటుకొని అందరూ వెళ్ళిపోసాగారు. నాకు చాలా ఆందోళనగా వుంది. సాయంత్రపు సూర్యుడు కొండల్లోకి కృంగి పోయినట్టుగా ... నేను మధ్యాహ్నం ఒంటి గంటకు కాలేజి గేటు దగ్గర కృంగిపోతున్న సమయంలో రెండు జడలున్న ఓ కళ్ళజోడు అమ్మాయి నా దగ్గరకు రావటం చూశాను. నాక్కొంచెం ఆనందమేసింది. కాని కళ్ళ జోడమ్మాయి దగ్గరవుతున్న కొద్దీ ఆ ఆనందం కాస్త దుఃఖంగా మారిపోతోంది.

'కొంపదీసి ఈ అమ్మాయి కాదు కదా అభిషిక్తా!' ఈ ఆలోచనలతో సతమతమవుతున్న సమయంలో ఆ అమ్మాయి దగ్గరగా వచ్చి అంది.

"రవివర్మ అంటే మీరేనా ...? నేనేదో చెప్పటానికి ఉపక్రమిస్తుండగా మళ్ళీ తనే అంది "ఈ లెటర్ మీకిచ్చి రమ్మని అభిషిక్త పంపించింది"

ఆ సమయంలో నా మనసు పడే ఆనందాన్ని ఏ భావంతో సరిపోల్చేది? మల్లెపూలతో మత్తెక్కిన గాలి శరీరాన్ని స్పృశించిన అనుభూతి నుంచి తేరుకుంటూ ఆ అమ్మాయి చేతిలోని లేటర్ ఒక్క వుదుటన అందుకొని అన్నాను. 'తను ఎక్కడుంది?" నా గొంతు కంపించడం ఆ అమ్మాయి కూడా తెలిసిపోయింది కళ్ళెగరేసి నవ్వి కళ్ళజోడు సరి చేసుకుంటూ నా ముందు నుంచి కదిలి వెళ్ళిపోయింది. నేను ఆతృతగా నాలుగు మడతలుగా వున్న తెల్ల కాగితాన్ని విప్పాను నా కళ్ళు అక్షరాల వెంట పరిగెత్తాయి.

రవీ!

నీ ఏకవచన సంబోధన నాకెంతో




ఆనందాన్ని కలిగించింది. నువ్వు నన్ను చూడలేదు కదూ! నేను నిన్ను చూశాను. వైట్ ప్యాంట్ మీద స్నఫ్ కలర్ షర్ట్ టక్ చేసి చేతిలో పెన్ పట్టుకుని గేటు దగ్గర నిలబడి అమ్మాయిల వైపు చూస్తున్న నిన్ను చూస్తుంటే ... నాకెంత ముచ్చటేసిందో తెలుసా? అప్పటికప్పుడు నీ దగ్గరకు రావాలి అనే కోరికను బలవంతంగా నిగ్రహించుకుని ఇదిగో నా ఫ్రెండ్ ద్వారా లెటర్ పంపుతున్నాను.

సాయంత్రం నాలుగు గంటలకు గాంధీ పార్కు దగ్గర నీ కోసం ఎదురు చూస్తుంటాను. మరి నువ్వు తప్పక కలుసుకోవాలి''

వుంటాను మరి

నీ అభిషిక్త!

ఉత్తరం చదవడం పూర్తి చేసిన నేను నిస్పృహతో ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకొని ఇంత దూరం వచ్చి నిన్ను కలుసుకోకుండా వెళతానా? అనుకుంటూ అక్కడ్నుంచి కదిలాను.

*　　*　　*

పక్షుల గుంపు ఒకటి ఆకాశంలో, పయనిస్తోంది. గాంధీ పార్కులోని దానిమ్మ చెట్టు మీద సీతాకోక చిలకలు రెండు ఎగురుతున్నాయి. నా కళ్ళు వాటిని చూస్తున్నా నా మనసు మాత్రం అభిషిక్త చుట్టూ పరిభ్రమిస్తోంది. సాయంత్రం నాలుగు గంటల నీరెండ వేళ నాలో అలజడిని పెంచేస్తోంది. చేతికున్న రిస్ట్ వాచీలోని పెద్ద ముల్లు కదులుతూంది.

– నాలుగు గంటల పది నిమిషాలు!

'అప్పుడు కలిగింది ఆ ఆలోచన! కొంపదీసి అభిషిక్త గాని నన్ను ఏడిపించడం లేదు కదా! ఆ చిన్న ఆలోచనకే మనసంతా ఓ కొత్త అనుభవంతో నిండిపోయింది. సరిగ్గా ఆ క్షణంలోనే దూరం నుంచి నా వైపు వస్తున్న ఓ అమ్మాయి మీద నిలిచాయి. నా కళ్ళు. దగ్గరకొస్తూనే అంది ఆ అమ్మాయి.

"మీరు రవి వర్మ కదూ"

సందేహం లేదు. ఈ అమ్మాయే అభిషిక్త! అప్రయత్నంగా తొట్రుపాటుగా అన్నాను... "ఆ ... మీరు అభిషిక్త కదూ!"

అదేమిటే... ఉత్తరంలోను, కల్పనల్లోను ఏకవచనంతో దూసుకుపోయిన నేను- మనిషి ఎదురుగా కనిపించేసరికి నాకు తెలియకుండానే బహువచనంలోకి మారిపోయాను. నా ఆలోచన తెగకముందే ఆ అమ్మాయి నవ్వింది. తర్వాత తీరికగా అంది.

"మీరనుకుంటున్నట్టుగా నేను అభిషిక్తను కాను. నా పేరు పద్మప్రియ! ఈ లెటర్ మీకిచ్చి రమ్మని అభిషిక్త పంపించింది"

పరమశివుడి కెంత కోపం వస్తుందో అంత కోపం వచ్చింది నాకా సమయంలో. వస్తున్న కోపాన్ని తమాయించుకొని అన్నాను –"మీ ఫ్రెండ్ హృదయం బండరాయి ప్లస్ ఇనుముతో తయారైనట్టుందే"

"నా ఫ్రెండ్ హృదయం ఇనుమో...బండరాయో మీకు 'ఫస్ట్ నైట్' తెలుస్తుంది లెండి. వస్తాను. మళ్ళీ మీ పెళ్ళిరోజున కలుసుకుందాం.

–ఆల్ ది బెస్ట్ మై ఫ్రెండ్ హజ్బెండ్!"

కొంటెగా నవ్వుతూ ఆ అమ్మాయి వెళ్ళిపోయింది. నేను మిగిలాను. నాతో పాటు ఆకాశం – దానిమ్మ చెట్టు మిగిలాయి. పయనిస్తున్న పక్షుల గుంపు- ఎగురుతున్న సీతాకోక చిలకలు మాయమయ్యాయి. చిన్నగా లెటర్ విప్పాను.

*రవీ!*

*సారీ!! బాగా కోపం వచ్చినట్టుంది. నువ్వు కోపంలోనే బాగుంటావట! మా ఫ్రెండ్ చెప్పింది. కోపంలో ఎంత బాగుంటావో ఫస్ట్ నైట్ నేను తెలుసుకోవాలి. అన్నట్టు చెప్పటం మరచిపోయాను. మా ఫ్రెండ్ రూం ఒక టు*

ంది. రాత్రి ఎనిమిది గంటలకు అక్కడ కొస్తాను! ముద్దు కూడా ఇస్తాను మరి! న స్తావో... రావో నీ ఇష్టం.

– నీ
అభిషిక్త

క్రింద ఏదో అడ్రెస్ వుంది. ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకున్నాను. ఎనిమిది గంటలకు ఇంకా మూడు గంటల టైముంది. ఈ లోపు అడ్రెస్ వెతకాలి.

*　　*　　*

సాయంత్రం ఎనిమిది గంటల సమయం.

రూమ్‌లా లేదది. ఓ ఇల్లులా వుంది. నేను అనుమానిస్తూనే ఆ ఇంట్లోకి అడుగు పెట్టాను. ఇంకేముంది? అభిషిక్త అమ్మ, నాన్న ఇద్దరూ నన్ను చూస్తూనే కంగారుగా లేచి నిలబడ్డారు. నా పరిస్థితి అయితే మరింత దారుణంగా తయారైంది. అభిషిక్త నన్నంత మోసంచేస్తుం దనుకోలేదు. ఫ్రెండ్ రూమ్ అడ్రెస్ అని చెప్పి తన ఇంటి అడ్రెస్ ఇచ్చి పంపించింది.

ఇప్పుడు- కాబోయే అత్తా- మామ "ఎందుకొచ్చావు బాబు?" అని ప్రశ్నిస్తే ఏం సమాధానం చెప్పాలి? అయితే, నేననుకుంటున్నగా వాళ్ళు అలాంటి ప్రశ్నలేమీ వెయ్యలేదు సరికదా కాళ్ళు చేతులు కడుక్కోవటానికి నీళ్ళిచ్చి వంట ఏర్పాట్లు చేయసాగారు.

భోజనాలు అయిన తర్వాత నా కోసం ఓ రూమ్ కేటాయించి చూపించారు. ఇక్కడ నాకు కోపం ప్లస్ ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే.. ఇప్పటి వరకు అభిషిక్త నా కంట పడకపోవటమే.

పక్క మీద బాసింపట్టు వేసుక్కూర్చుని అదే విషయం గురించి ఆలోచించసాగాను. ఇంతలో తలుపు దగ్గర చప్పుడయ్యేసరికి ఆత్రుతగా తల తిప్పి చూశాను. వాకిట్లో పంచి పదేళ్ళ అబ్బాయి నా కాబోయే చిన్న బావమరిది అనుకుంటా- సరాసరి నా బెడ్ దగ్గరకొచ్చి ఓ కవర్ నా గుండెల మీద పడేట్టు విసిరి వచ్చినంత వేగంగా వెళ్ళిపోయాడు. నేను ఆతృతగా కవర్ విప్పాను. ఫోటో - చిన్న లెటర్ వున్నాయి..

ముందు ఫోటో చూడకూడదు. చూస్తే 'థ్రిల్' ఏముంది? దాన్ని ఓ ప్రక్కన పెట్టేసాను. లెటర్ చదవటం మొదలు పెట్టాను.

రవీ!

సారీ!! కంగారు పెట్టేసాను కదూ! నీకో థ్రిల్ కలిగించే న్యూస్ చెప్పేదా... నువ్వు వస్తున్నట్టు మా ఇంట్లో వాళ్ళకు తెలుసు. నేనే చెప్పాను. నీకేదో అక్కడ అర్జంట్ పనున్నట్టు నాకు కాబోయే మామగారు ఫోన్ చేసినట్టు చెప్పాను. నీ ప్రక్క గదే నాది. ఈ రాత్రికి ఎవరో రచయిత చెప్పినట్టు - 'నిదురించే ప్రేయురాలి చెక్కిలిమీద ముద్దు పెట్టుకోవటం ఎంత అందమైన దొంగతనం'. ఆ దొంగతనం నువ్వు చేస్తానంటే నాకేం అభ్యంతరం లేదు. కాకపోతే నా పక్కన నా నాయనమ్మ వుంటుంది. నువ్వు కన్ఫ్యూజ్ కాకుండా కొంచెం జాగ్రత్తగా వ్యవహరించు.

– చివరగా ఒక మాట!

రవీ!

నీ 'అన్వేషణ'లో నువ్వు విజయం సాధించాలని నా ఫోటో పంపించాను. చూసావు కదూ ఫోటో! నీ అంత అందంగా వుండకపోవచ్చు. నీ కంటే చిలిపితనం మాత్రం నాలో ఎక్కువ! అందుకే 'ఫేస్' కట్ చేసి తీసేసిన ఫోటో పంపించాను"

నేను హతాశుడనై ఫోటోను చేతుల్లోకి తీసుకున్నాను. ముఖం లేని ఫోటో నన్ను చూసి నవ్వినట్టయ్యింది. కట్ చేసిన ఆ తెల్లటి భాగంలో నల్లటి అక్షరాలు మెరుస్తున్నాయి..

"అన్వేషణ" | షేక్ మహమ్మద్ రఫీ

## వైద్యుడు—వేంకటేశ్వరుడు!

అమెరికాలో –
అప్పిచ్చువాడు వైద్యుడు!
చిక్కులుంటే యిచ్చుకుంటామన్న
రూపాయి ముక్కల్ని
ముప్పై తిప్పలు పెట్టి
డాలర్లుగా యిమ్మని
డబాయించేవాడు
'పిట్స్‌బర్గ్' వేంకటేశ్వరుడు!

– పిప్పళ్ల సూర్యప్రకాశరావు
మోర్గన్ టౌన్, వెస్ట్‌వర్జీనియా


Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
Featuring Seafood • Vegetarian • Meat Dishes
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven




Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service

**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

స్నానమాడు తండ్రీ!
కన్నీళ్ళ కాగావు, కష్టాల్లో వేగావు.
ఎండల్లో మండావు. వొళ్ళు ఉడికి
పోయింది. కళ్ళు కవిలిపోయాయి.
సంతత ధారగా తలార నీళ్ళోసు
కుని చల్లబడు తండ్రీ! చల్లబడి,
ముందుకు చూడు నా తండ్రీ!
హరహర మహాదేవ!
నరహర మహాదేవ!
అల్లి! ఆ నల్లకొండల్లోంచి పరుగు
పరుగున వచ్చిందయ్యా కృష్ణమ్మా!
నెమలి పింఛపు ఛాయ చీర చుట్టాబెట్టి
పాల కొంగల ఛాయ పట్టు రైకాకట్టి
లోయలో జాలుగా బారుజడ వేసికొని
కొండ పుప్పొడి తేనె వొడిలోన
వొంపుకొని కోనపక్షుల రవముకొంగులో
కప్పు కుని
వాగుల్ని వంకల్ని రాసుకుంటూ, దూసు
కుంటూ
గట్టుపుట్టల మీంచి గబగబా దూకుతూ
అందెల్లు ఘల్లుమన
మట్టెల్లు ఝల్లుమన
ఝణఝణా
ఫెళఫెళా
గలగలా
నరనరా
ఉరకలతో పరుగులతో తరలి వచ్చిం
దయ్యా కృష్ణమ్మ.
ఆ వొడ్డు ఈ వొడ్డు అంతనీ తాకుతూ
అమ్మ తల్లిలా,
అలల చేతులు అన్ని వైపులా విప్పు, తూ
పిలుస్తోందయ్యా కృష్ణమ్మ!
స్నానమాడు తండ్రీ!
శాంతించు తండ్రీ!
ఓ హరుడా!
ఓ నరుడా!

అన్ని పుణ్య నదులకు ఆత్మలా వచ్చిం
దయ్యా వాహిని.

రాత్రి ఏమి నిద్రపోయావో! ఏ చెడ్డకల వచ్చిందో! గతమెంత జీర్ణమయిందో! లే తండ్రీ! లే! లేచి స్నాన మాడు.

కాళ్ళు కడుక్కునే నీళ్ళు, దాహమాపే నీళ్ళు, వొళ్ళు నిమిరే నీళ్ళు, చల్లబరిచే నీళ్ళు దోసిళ్ళపట్టి అక్షయంగా తెచ్చావయ్యా! లే!

అప్పుడే కృష్ణ వొడ్డున ఆడంగులు స్నానాలు చేస్తు న్నారు. మొగవాళ్ళు లోతుకి వెళ్ళి ఈతలు కొడ్తున్నారు. పిల్లలు కోసురాళ్ళ మీంచి ఎగిరెగిరి దూకుతున్నారు. కొత్తగా కాపురాని కొచ్చిన వైదేహి ఇంకా రాలేదు. 'అత్తగారు క్షాష్ఠకొచ్చి అరగంట దాటిందే! వైదేహి ఇంకా రాలేదేమా!' అని ఎదురుచూస్తున్న రాధకి గబగబా తొట్రుపడుతూ వస్తున్న వైదేహి కన్పించింది. వైదేహి సరాసరి నిలువు లోతులో స్నానం చేస్తూన్న రాధ దగ్గరకెళ్ళింది.

"ఇంతాలస్యం అయిందేం?" అంది రాధ.

"ఇంటి పని" అంది వైదేహి.

రాధ సూటిగా వైదేహి ముఖంలోకి చూసింది. అమ్మ దొంగ! దొరికి పోయింది.

"మీ అత్తగారు బయటకొచ్చాక మీ ఆయన ఇప్పటి దాకా వుండి ఇప్పుడే కదూ పొలం వెళ్ళాడు" అంది రాధ.

వైదేహి తెల్లబోయి సిగ్గుతో ముకుళించుకు పోయింది.

"కొత్త పెళ్ళి కూతురివి సరేగాని, నీ ముఖం మీద తోకచుక్కలా చెరిగిపోయిన బొట్టు అసలు కథంతా చెప్పేస్తోంది" అంది



# మహా రుద్రాభిషేకం

రాధ.

సిగ్గు పట్టలేక బుడుంగున నీళ్ళలో మునిగింది రాధ. నీళ్ళ అడుగున ఎంత సిగ్గుతో ముడుచుకపోయిందో, ఎంత ముసి ముసి నవ్వులు నవ్వుకుందో ఆ కృష్ణమ్మకే తెలియాలి.

వందల మంది ముత్తయిదువులు, మొగవాళ్ళు స్నానాలు చేసి శుభ్రగాత్రులయి ఎవరి పనులకు వాళ్ళు వెళుతున్నారు. మువ్వొ తనివితీరా తలారా స్నానం చెయ్యి తండ్రీ! చేయవలసిన పని చేతులనిండా వుంది.

పరుచుకుంటున్న సూర్య కిరణాల్లా లోకంలో నవ్వులు విప్పిస్తున్నాయి. పొద్దున్నే ఇసకలో ఆడుకుం టున్న పిల్లలు, ఇసక చిట్టి గుప్పిట్లలో పట్టి ఒకరి మీద ఒకరు విసురుకుంటూ కిలకిలా నవ్వుతున్నారు. ఇసకలో ఒకర్నొకరు కింద పడవేసుకుంటూ ప్రపంచాన్ని జయించిన వీరుల్లా పొంగి పొంగి నవ్వుతున్నారు. వాళ్ళని చూసి అప్పుడే విచ్చిన పువ్వులు నవ్వుతున్నాయి. ఆ పక్క శ్రీదేవి తులసికోట దగ్గర కూర్చుని తనలో తనే మురిసిపోయి నవ్వుకుంటోంది. కాపురాని కొచ్చి పదేళ్ళయినా కడుపు పండలేదు. అత్తమామల సాధింపు లయ్యాయి. ఆడబిడ్డల ఈసడింపులయ్యాయి-నిన్ననే నిన్ననే తెలిసింది తను తల్లి కాబోతున్నట్టు. అత్త మెచ్చుకుంది. ఆడబిడ్డ అలంకారాలు చేసింది. ఇక భర్త సరే సరి. శ్రీదేవి కడుపు నిమురుకుంటూ, పుట్ట బోయే బిడ్డని తలుచుకుంటూ ముసి ముసిగా తృప్తిగా నవ్వుకుంది. తులసి దళాలు గాలికి వూగిపోయాయి.

అన్నదమ్ములూ, తోడికోడళ్ళూ పెద్ద పండగ జరుపుకుంటున్నట్లు ఆ వరండాలో ఒకటే నవ్వులు. ఆ రెండు కుటుంబాలు విడిపోయి పదేళ్ళయింది. వాళ్ళ మధ్య మాటల్లేవు. పిలుపు లంతకన్నా లేవు. ఒకే రక్తం పంచుకున్న వాళ్ళు బద్ధ శత్రువులయిపోయారు. అన్న ఇంట్లో శుభకార్యం పదేళ్ళ ఇనుపతెరని ముక్కలు ముక్కలు చేసింది.

'వాడు పిలుస్తే వస్తా'నన్నాడు తమ్ముడు.

"దానికేం పిలుస్తా"నన్నాడు అన్న. పిలిచాడు. వచ్చాడు. కలిసి పోయారు. పదేళ్ళ కబుర్లన్నీ ఒక్కరోజు లోనే చెప్పుకోవాలని కాబోలు ఒకటే మాటలు. వాళ్ళ అయ్యకాలం జ్ఞాపకం తెచ్చుకున్నారు. కలిసి మెలిసి ఒకళ్ళ ముద్ద ఒకళ్ళు అందుకున్నట్టు వరస నవ్వులు.

దీపావళి పండుగనాడు రాముడు తారాజువ్వలు కాలుస్తుంటే విశాలమైన చాతీ వైపు, పొడవాటి చేతులవైపు ఆశగా తలుపుచాటు నించి చూస్తున్నది ప్రమీల. అలా చూస్తున్న ప్రమీలని తనూ చూడాలని ఉన్నట్టుండి చిచ్చుబుడ్డి వెలిగిస్తే ఆ వెలుగులో తన కోసం వెలిగించిన దీపకాంతిలో పట్టుచీర కొంగుచాటునించి ప్రమీల నవ్విన నవ్వు. ఆ నవ్వు కోసమేగా రాముడు మర్నాడే పెళ్ళి ముహూర్తం నిశ్చయించమని తొందరబెట్టింది.

లక్ష్మి సంక్రాంతికి గొబ్బెమ్మలు పెడ్తూ పాట ఆఖరి చరణం "మొగలీ పూవంటి మొగుణ్ణివ్వావే" అనంగానే చెలులు చెప్పకుండా వాళ్ళ బావని తీసుకొచ్చి అక్కడ మంచో పెడితే లక్ష్మి పళ్ళెం అక్కడే వొదిలేసి, వెంగున గెంతటమూ, తీసిన పరుగూ చూడవలసిందే. ఇంట్లో కెళ్ళి ఆయాసంతో చెయ్యి గుండెమీద వేసుకుని సిగ్గుతో

## మహారుద్రాభిషేకం

— పూర్తి ముగింపు.

నవ్వుకున్న ఆ నవ్వో!

ఆ నవ్వులన్నీ కోసుకొచ్చానయ్యా!

ఇటు నవ్వులు. అటు కన్నీళ్ళు!

సంతలో గొడ్లమ్మబోయిన కొడుకు రౌడీ తగాదాల్లో ఇరుక్కోగా డబ్బు దోచుకుని కొడుకుని హతమార్చి కాలవలో పారేశారని విన్న క్షణం నించి సూరమ్మ కన్నీటికి అడ్డం వున్నదా? ఏ ఓదార్పు ఆ తల్లికి తిరిగి కొడుకు నివ్వగలదు?

లంకకు గొడ్లు తోలుకుపోయిన భర్త వరద ముంపుకు బలైపోగా బొట్టు మీద బొట్టు మెత్తుకున్నదేగాని ఆ ఇల్లాలు చూపు లంక మీంచి తిప్పిందా?

కళ్ళు ధారలవటం మానాయా?

తాత తండ్రులు కట్టిన ఇల్లు, పెళ్ళి పేరంటాలు జరిగిన ఇల్లు, పాపలుయ్యాల లూగిన ఇల్లు, అప్పు కింద తాకట్టైపోగా ఇల్లు విడిచిపోతున్న పంతులుగారు ఇంటి బయటకొచ్చి ఒక్కసారి ఇంటివైపు చూసినప్పుడు జారిన అశ్రుకణమో! మళ్ళీ ఆ గడపకి పసుపు రాసుకునే యోగ్యత లేదని పంతులుగారి భార్య గడపకి పసుపురాసి బొట్టుపెట్టి మొక్కుతున్నప్పుడు ఆమె కన్నీటికి చెరిగిన కుంకుమ రేఖలో!

ఏటి కేడాదీ భార్యా పిల్లలతో సహా ఆ పొలంలో పనిచేసి, రక్తం ధారపోసి పంటలు పండిస్తే, ఉన్నట్టుండి ఒక్కరాత్రి పంటంతా తుఫాను మింగేస్తే, గట్టునున్న రైతులం, తల్లీ! ఇదేనా నాయం! పిల్ల పెళ్ళి చేద్దామనుకు న్నానే! ఇంటిదానికి కడియాలు కొందామనుకున్నానే! పెళ్ళీ లేదు కడియాలు లేవు.ఆఖరికి అన్నం కూడా లేకుండా చేశావా అమ్మా'' అంటుంటే

ఆ రైతు కళ్ళంట రాలిన కన్నీళ్ళకు భూమి బద్దలవదో!

ఆ నవ్వుల్ని, ఆ కన్నీళ్ళని కలబోసి తెచ్చాను తండ్రీ!

ఆ నవ్వులు నీవు విన్నవే!

ఆ కన్నీళ్ళు నీవు చూసినవే!

ఆ రెంటినీ కలిపి నా రెండు చేతులా నీ కర్పిద్దామని వచ్చానయ్యా! తెచ్చానయ్యా నూటొక్క బిందె వాసెన గట్టి! మోసుకుంటూ వచ్చానయ్యా దూరదూరాల నించి? అగాధాలు తవ్వి!, అంతరంగాలు తొలచి ఆకాశ గంగని, పాతాళగంగని కలబోసి ఒకేజాలుగా మళ్ళించి, స్వచ్ఛంగా నా గుండె పంటుగా ప్రవహింప చేశానయ్యా!

లే తండ్రీ! లే!

తలార తనివితీర స్నానమాడు!

స్నానమాడి

శాంతించు నరుడా!

దీవించు హరుడా!

హరహర మహాదేవ!

నరహర మహాదేవ!

## నా వెనక ఎవరో...



సత్యం శంకరమంచి

నేనొక్కణ్ణే నడుస్తున్నాను.

ఒంటరిగా, నిశ్శబ్దంగా నడుస్తున్నాను. దూరంగా కనిపించే ఇళ్ళ కప్పులు, ఆ పైన కనిపించే ఆకాశంలోకి చూస్తూ నడుస్తు న్నాను.

నా వెనక ఎవరో వస్తున్నట్టుంది. వెనక్కి తిరిగి చూశాను. ఎవరూ లేరు. మళ్ళీ ముందుకు నడుస్తున్నాను. అడుగులో అడుగు వేసుకుంటూ, ఆలోచనలో మరో ఆలోచన గుచ్చుకుంటూ...

నిజం! నా వెనక ఎవరో వస్తున్నారు. నా భుజం తడ్తున్నారు. ప్రేమగా నా వీపు నిమురుతున్నారు. గిలిగింతలు పెట్టేట్టు నా జుట్టు రాస్తున్నారు. చెవిలో గుసగుసగా ఏదో చెప్తున్నారు. ఎవరో తెలియటం లేదు. ఏం చెప్తున్నారో స్పష్టంగా అర్థం కావటం లేదు.

వీథిలో ముందుకు నడుస్తుంటే, అరుగులు, వసా రాలు, గుమ్మాలు వెనక్కి వెళ్ళిపోతున్నాయి. అల్లదే! ఆ ఇంటిముందు కల్లాపి చల్లి ముగ్గులు పెట్టి వున్నాయి. అది లక్ష్మివాళ్ళ యిల్లు. చిన్నప్పుడు లక్ష్మి మెరుపు తీగలా, సన్నగా తళుక్కుమంటూ వుండేది. అదేం చిత్రమో! పెదవులెప్పుడూ నవ్వుతూనే వుండేవి. వాకిట్లో కొచ్చి "ఏయ్! కూరలబ్బీ!" అని పిలిస్తే "అయ్యో! నేను కూరలబ్బినైపోతే ఎంత బావుండేది" అనిపించేది. లక్ష్మి పొద్దున్నే ముగ్గులేసే సమయానికి పక్కింటి రామంతో కావాలని కబుర్లకి వెళ్ళేవాణ్ణి. ముగ్గులు పూర్తిచేసి ఇంట్లోకి వెళ్ళే లోపు ఒక్కసారి నా వైపు చూస్తే చాలు. ఓహ్! ఆనందంతో కృష్ణకు పరుగెత్తుకెళ్ళి ఈతలు కొట్టే వాణ్ణి.

ఓసారి మా ఇంటికొచ్చి పువ్వులు కావాలంది. అడిగిందే ఆలస్యం. సన్నజాజి చెట్లన్నీ దులిపి మొగ్గ లేకుండా తుంచుకొచ్చి దోసిళ్ళతో లక్ష్మి కొంగులో పోశాను. చాలీ చాలని పవిట కొంగులో పట్టలేనన్ని సన్నజాజులు గట్టిగా మూట కడితే జాజులు నలిగిపో తాయి. పవిట చాలటం లేదు. పూలు సర్దబోయిన నాకు లక్ష్మి వేళ్ళు తాకాయి. లక్ష్మికి తొట్రుపాటు, చెక్కిళ్ళు సిగ్గుతో కందిపోగా చాలని పవిటని మళ్ళీ మళ్ళీ సర్దు కుంటూ పరుగున వెళ్ళిపోయింది.

అప్పటి నుంచి ఇప్పటి దాకా నా వేళ్ళకి సన్నజాజుల వాసన...లక్ష్మి వాసన...

ఆ పైన లక్ష్మి ఓ కలవారబ్బాయిని చేసుకుంది. పిల్లల్ని కంది. నా గురించి ఎప్పుడన్నా అనుకుంటుందేమో తెలియదు గాని నా చేతి వేళ్ళకింకా జాజి, లక్ష్మి వాసన వుంది.

నా వెనక వస్తున్నదీ, గలగల నవ్వుతున్నదీ లక్ష్మే అయ్యుండాలి. కాకపోనూ వచ్చుకూడా.

దీపాల దిన్నె దగ్గర కొచ్చాను. వెనకనుంచి నా తలమీద ఎవరో ఆశీర్వదిస్తున్నట్టుంది. చల్లగా వుంది. హాయిగా వుంది. సర్వాణువులూ కరిగిపోతున్నట్టుంది. ముందుకొచ్చి ఎదురైతే పాదాలపై మోకరిల్లి నన్ను నేను అర్పించుకుందామని వుంది. ఆ స్వామి ముందుకు రాడు. వెనుదిరిగితే అసలు కన్పించడు. ఆయనెవరో? బుద్ధుడా? నాగార్జునుడా? ఆర్యదేవుడా? లేక ఎవరి భిక్షా పాత్ర శకలాలు ఐదో ఆయకస్తంభం కింద నిక్షిప్తమై వుండి తరతరాల మానవాళి పూజలందుకొంటున్న మహనీయుడా? ఎవరు నా వెనక? ఏదో వెలుగు. నా వెనకనున్న వెలుగు, నన్ను వెన్నంటి వున్న వెలుగు. కళ్ళ ముందుకు రావటం లేదు. గిలగిలలాడిపోతూ గుడివైపు నడిచాను.

గాలి గోపురం గూళ్ళలో పావురాళ్ళు కువకువ లాడుతున్నాయి. ఉన్నట్టుండి గాలిలోకి ఎగిరి తిరిగి గూళ్ళలోకి వచ్చి ముక్కులు రాసుకుంటున్నాయి. ధ్వజ స్తంభం మీద రామచిలుకలు బొమ్మల్లా నుంచుని శిఖరం వైపు చూస్తున్నాయి. ప్రాకారమంతా మారేడు దళాల సుగంధం, జమ్మి ఆకులు గాలికి రాలుతున్నాయి.

గుళ్ళోకి వెళ్తే అమరేశ్వరుడికి హారతి యిస్తున్నారు.

నా వెనక ఎవరో వున్నారు నందీశ్వరుడై వుండాలి.

మళ్ళీ కర్పూర హారతి, లింగాకారం మధ్య ఎర్రటి వెలుగు.

ఎన్ని సంవత్సరాలుగానో కొన్ని వందల కోట్ల హార తులు.

అమ్మకి హారతి కర్పూరపు వెలుగులో మెరుస్తున్న అమ్మ కళ్ళు. గుడినిండా హారతి, గుండె నిండా హారతి, మెట్లు దిగి వస్తుంటే నన్నంటిపెట్టుకుని నా వెనకే వస్తున్న హారతి.

కృష్ణ వొడ్డుకొచ్చాను. కృష్ణగాలి నన్ను కౌగలించు కుంది. ఒంటినిండా అలుముకుంది. ఒళ్ళంతా పులకె త్తించే ఈ యుగ యుగాల కృష్ణగాలి నన్నింత వశీభూ తుణ్ణి చేస్తోందేమిటి? ఈ నేల, ఈ మట్టి, ఈ రాయి, ఈ రప్ప, ఈ గాలి, ఈ దుబ్బు, ఈ దిబ్బ నన్ను పిలిచి, పలకరించి మూర్కొని, నన్ను దగ్గరకు తీసుకుని 'నా వూసు చెప్పవా?' అంటున్నావేమిటి? నేనెంతవాణ్ణి? నే నెవర్ని?

నా వెనక ఎవరో నవ్వుతున్నారు?

ఎవరది? నాకు కనబడరేమి? నా ముందుకు రారేమి?

బహుశా వచ్చేవారం నేను రాయబోయే కథ అయి వుండాలి. తెలియదు. నా వెనక ఎవరున్నారో తెలిస్తే, నన్ను నేను తెలుసుకున్నట్లే గదా! అప్పుడు నేనుండనుగా!

ఇది చదివింతర్వాత, ఈ కథ మీ వెన్నంటి నడిస్తే ఈ కథ ఉన్నట్టు...ఓ సన్నజాజి పూచినట్టు.

*

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. Guard dogs, s subgroup under working dogs, are well known for their courage and bravery. The best examples are the German shepherd (Alsatian) and Dober man. They are used in police work, night watchmen, military, night patrols.
2. Ludwig Doberman, a German tax-collector, aware of his unpopularity of his job, developed a fierce breed of pinscher (hunting dog) in 1880s to help him in his work.Today that breed is extensively used as guard dogs.
3. Chihuahuas are named after the state of Chihuahua in Mexico. They were supposed to be the sacred dogs of Aztecs and eaten during religious functions.
4. Labradors do not come from Labrador (Canada) but from Newfoundland, where they helped the fishermen to haul in their nets
5. Cocker spaniel originated in 14th century in Spain. The first half of its name comes from its use by hunters to flush out woodcock; the second half, is, its home country. It is one of the most popular breeds all along.
6. They are eaten - even now in China by humans. Aztec Indians used to eat them during their religious ceremonies and many big cats would love dog meat.
7. German shepherds, Labrador retrievers, golden retrievers and boxers.
8. During WW 1, a doctor in a German hospital was walking along with a blinded soldier, when he was called away. He left his pet German shepherd (Alsatian) to look after his blind patient. To his surprise, he found the dog was able to bring the patient back to his bed. Then the doctor started training the dogs to do this guide work. Later on, many people came forward for such training. All dogs can not be trained to become guide dogs. Dogs have less sense of visual acuity, but still, they are the 'best' guides !
9. Yes, there are ! Dogs can hear far better than humans and there are places which train dogs for such 'hearing guidance' and help the deaf people.
10. As mentioned above, dogs can hear Hertz 40,000 while humans can hear upto Hertz 20,000. Compared to other mammals that survive in the wild, dogs have less hearing capacity.
11. Of course ! The sense of smell is very well developed compared to humans, although it is much lesser than its cousins in the wild.
12. The Chinese royal family monopolised the breeding of a dog (Peke) and theft of the same carried death penalty.
13. The first animal to travel into outer space was a dog called Laika, which was launched in a spacecraft by USSR in 1957. The capsule was not designed to return to earth; and about a week after going into orbit Laika died of asphyxiation when oxygen ran out. Subsequently Strelka and Belka, two more dogs were sent into space and recovered.
14. Eleanor Ritchey, an oil company heiress, who died in 1968, 'gave' $4.3 mill to her 150 or so dogs in her will.
15. Yes, they do. But domesticated dogs have become lazy and stopped killing rats. In England, they hold a competetion for 'ratting' by dogs. Bull terriers are known for their fancy in killing rats.
16. A well trained sniffing dog can actually 'track' a culprit for miles together as long as the smell is fresh and unaltered. A Doberman, named "Sauer", trained by Det-Sgt Kruger, in 1925 tracked a thief 100 miles across the Great Karroo, South Africa by scent alone !
17. Many pet dogs are liked by owners and also by neighbours. When the mongrel "Lazarus" died in San Francisco in 1862, an estimated crowd of 10,000 people attended the funeral.
18. Undoubtedly it is easy to pull anything on ice, In the annual 1,049 mile dog sled race from Anchorage to Nome, the record time is 14 days, 14 hours and 43 min by "Emitt Peters" in 1975 race. Outside of this, a 97 lb Newfoundland terrier, pulled 5,045½ lbs of weight on cement in 1979.
19. In 1977, a 'contract' worth $ 10,000.00 was put out on the life of a very successful drug sniffing police dog named "Sergeant Billy" by the underworld in Savannah, GA. Shortly afterwards, an 8' high concrete wall was built around its kennel for protection of the prize dog.
20. Believe it or not, they can get laryngitis; but it is very rare. Reason : Dog's voice box (larynx) is not controlled by as many muscles as we have. (because they don't speak-they only howl-only one tone).

## చివరకు తేలింది!

రాజకీయ పార్టీలు
బ్రిటన్ అమెరికాల్లో—ద్వైతం
రష్యా చైనాల్లో—అద్వైతం



ఫ్రాన్స్ ఇండియాలలో—
విశిష్టానేకత్వం
ఏ పార్టీ ప్టోన్ అయితేనేం
ప్రజల ఫ్రూట్స్ రాలగొట్టడానికి:

—విష్టల వెంకటరావు




అమెరికా కార్టూను


# *The Fastest Way For Your Savings To Grow...*

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

WITH BEST COMPLIMENTS FROM

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week • Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**